# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


ఆదిలాబాద్, హైదరాబాద్ మంగళవారం 16-04-2024 సంపుటి: 17 సంచిక: 36 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఈ ఏడాది వర్షాలే.. వర్షాలు

**106 శాతం వర్షపాతం నమోదవ్వవచ్చని ఐఎండీ అంచనా**



న్యూఢిల్లీ,ఏప్రిల్15: భారత వాతావరణ శాఖ ప్రస్తుతం ఎండలతో విలవిల్లాడుతున్న ప్రజలకు చల్లని కబురు చెప్పింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు సీజన్‌లో అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. లానినా పరిస్థితుల కారణంగా ఎక్కువ మోతాదులో వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య మిగతా 2లో..

## ఎన్నికలు ముగిసే వరకు సరిహద్దుల్లో నిఘా

**అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట**

**ఉన్నతాధికారుల సమావేశంలో సిఎస్ శాంతికుమారి**

**సమన్వయ సమావేశంలో ఇరు రాష్ట్రాల అధికారులు**




హైదరాబాద్,ఏప్రిల్15: ఎన్నికలు.. పారదర్శకంగా, అవాంఛనీయ ఘటనలు మిగతా 2లో..

# ఈడీ ఎవరిని టార్గెట్ చేయడం లేదు

ఈడీ అరెస్ట్ చేసింది కేవలం 3 శాతం రాజకీయ నాయకులనే

ఎలక్టోరల్ బాండ్స్ తో పార్టీల లావాదేవీలపై నిఘా సులభతరం

ప్రధాని మోదీ పలు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఏప్రిల్15: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎలక్టోరల్ బాండ్స్, ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలపై వస్తున్న విమర్శలను మోదీ తిప్పికొట్టారు. రాజకీయ పార్టీలకు వచ్చే డబ్బు ఎంతో తెలుసుకోవడానికి ఎలక్టోరల్ బాండ్స్ ఎంతగానే ఉపయోగపడ్డాయన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ ను తీసుకురావడంతో ఏ పార్టీకి ఎంతెంత డబ్బు అందిందో తెలుసుకోవడం సులభంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర తన చెప్పుచేతల్లో ఉంచుకొని బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారిపై మిగతా 12లో..



# లోక్‌సభలో 15 ఎంపి సీట్లు గెలిపించండి

ముదరాజ్‌లకు మంత్రివర్గంలో చోటు కల్పిస్తాం

ఇచ్చిన హామీ మేరకు రునమాఫీ చేస్తాం

ప్రధాని మోడీకి సుపారిగా మారిన కెసిఆర్

కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిఆర్ఎస్, బిజెపిల కుట్రలు

నారాయణపేట జనజాతర సభలో సిఎం రేవంత్ నిప్పులు

నారాయణపేట,ఏప్రిల్15: లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 15 ఎంపీ సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రిగా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 10శాతంగా ఉన్న ముదిరాజ్ లకు కేసీఆర్ ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ సామాజిక వర్గానికి చెందిన ప్రజలను బీసీ-డీ నుంచి బీసీ-ఏ గ్రూప్‌లోకి మార్చేందుకు సుప్రీంకోర్టులో పోరాడతామన్నారు. ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల మేర రైతు రుణమాఫీ చేస్తాం' అని రేవంత్ అన్నారు. తాము ఇచ్చిన హామీని నెరవేర్చి రైతన్నలను ఆదుకుంటామని అన్నారు. ఈ విషయంలో బిఆర్ఎస్ నేతలు చేసే విమర్శలను తిప్పికొట్టారు. నారాయణపేటలో నిర్వహించిన 'కాంగ్రెస్ జనజాతర సభ'లో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టులో కేసు నడుస్తున్నా.. పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. మరోవైపు మాదిగల వర్గీకరణ చేయాల్సిందేనని, వాళ్లకు న్యాయం జరగాల్సిందేని సీఎం అన్నారు. భవిష్యత్తులో మాదిగలకు మరిన్ని పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా మిగతా 2లో..

## రైతులకు గుడ్ న్యూస్..



ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ

ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం

రుణమాఫీ విషయంలో వెనకడుగు వేసేదే లేదు

త్వరలోనే అర్హులైన వారిని ఇందిరమ్మ ఇల్లు కమిటీల ద్వారా లబ్ధిదారులకు అందిస్తాం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక హామీ

హైదరాబాద్,ఏప్రిల్15: అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేసేదే లేదన్నారు. త్వరలోనే అర్హులైన వారిని ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించి.. లబ్ధిదారులకు అన్ని పథకాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ముదిరాజ్ లకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక హామీ ఇచ్చారు. ముదిరాజ్ లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లో చేర్చేందుకు పోరాడుతామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ప్రజలకు మిగతా 2లో..

## న్యాయ వ్యవస్థలను అణగదొక్కాలని చూస్తున్నారు



న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు

సీజేఐకు మాజీ జడ్జీల లేఖ

న్యూఢిల్లీ,ఏప్రిల్15: న్యాయవ్యవస్థను కాపాడాలని కోరుతూ 21 మందితో కూడిన సుప్రీం, హైకోర్టు మాజీ న్యాయమూర్తులు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. న్యాయవ్యవస్థపై తీవ్ర ఒత్తిడి, తప్పుడు సమాచారాలతో అణగదొక్కేందుకు యత్నిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా సంకుచిత రాజకీయ మరియు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నట్లు మిగతా 12లో..

## ఎలక్టోరల్ బాండ్స్‌పై రివ్యూ పిటిషన్

**న్యూఢిల్లీ,ఏప్రిల్15:** ఎలక్టోరల్ బాండ్స్‌పై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుని సమీక్షించాలంటూ రివ్యూ పిటిషన్ దాఖలైంది. ప్రాథమిక హక్కులను మిగతా 2లో..

## ఆరు గ్యారెంటీలపై సమాధానం ఇవ్వండి



**రైతులకు ఇచ్చిన హామీల సంగతి ఏమయ్యింది**

**బిజెపి రైతుదీక్షలో కిషన్‌రెడ్డి ప్రశ్నలు**

హైదరాబాద్,ఏప్రిల్15: భారాస హయాంలో రైతులకు అన్నివిధాలుగా అన్యాయం జరిగిందని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మురికిలో వేసినట్టేనని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర మిగతా 12లో..

# బిజెపికి మరో నేత రాజీనామా

కాంగ్రెస్ కండువా కప్పుకున్న మాజీ ఎమ్మెల్యే

సిఎం రేవంత్ సమక్షంలో రాథోడ్ బాపురావ్ చేరిక

హైదరాబాద్,ఏప్రిల్15: సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికలకు ముందు అధికార కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇంఛార్జి మంత్రి సీతక్క విస్తృతంగా పర్యటిస్తూ కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా ముందుకు సాగుతున్నారు. మంత్రి సీతక్క అధ్వర్యంలో ఇటివలే సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే తరహాలో జిల్లాలో వివిధ పార్టీల నాయకులు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి సీతక్క ఆధ్వర్యంలో చేరికల పరంపర పెరిగింది. బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ తాజాగా సోమవారం సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ మిగతా 2లో..



## బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

కాంగ్రెస్ కాతాలో కామారెడ్డి మున్సిపాలిటీ

ఛైర్‌పర్సన్‌గా గడ్డం ఇందుప్రియ ఎన్నిక

కామారెడ్డి,ఏప్రిల్15: తెలంగాణలో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఓ వైపు సీనియర్లు పార్టీని వీడుతుంటే.. మరోవైపు స్థానిక సంస్థల్లో ఆ పార్టీ మరింత బలహీనపడుతుంది. తాజాగా కామారెడ్డి బీఆర్ఎస్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆమె ఛైర్ పర్సన్ పదవి కోల్పోయారు. కామారెడ్డి కొత్త మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా కాంగ్రెస్ కౌన్సిలర్ గడ్డం ఇందుప్రియ ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవిపై సొంత పార్టీ కౌన్సిలర్లే తిరుగుబాటు మిగతా 12లో..

## లిక్కర్ కేసులో కవితకు రిమాండ్ పొడిగింపు

**23 వరకు జ్యుడిషయల్ రిమాండ్ విధింపు**

**విచారణకు సహకరించడం లేదన్న సీబీఐ**

**బయట బిజెపి చెప్పిందే సీబీఐ అడిగిందన్న కవిత**



న్యూఢిల్లీ,ఏప్రిల్15: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. ఈ నెల 23 వరకు కవితకు మిగతా 12లో..

## గతం కన్నా మిన్నగా ధాన్యం కొనుగోళ్లు

ఏ ఒక్క రైతూ నష్టపోకుండా చర్యలు

మద్దతు ధరలకు మాత్రమే అమ్ముకోవాలి

బిఆర్ఎస్, బిజెపి ఆరోపణలపై ఉత్తమ్ మండిపాటు




హైదరాబాద్,ఏప్రిల్15: తెలంగాణలో ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో రైతులు నష్టపోతున్నట్లు ప్రతిపక్షాలు చేస్తోన్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో ప్రభుత్వం సమర్థవంతంగా మిగతా 12లో..

## సుప్రీంలోనూ కేజ్రీకి దక్కని ఊరట

అరెస్ట్‌పై విచారణ 29కి వాయిదా

సమాధ్యానం ఇవ్వాలంటూ ఈడీకి నోటీసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్15: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌కు మిగతా 12లో..

# వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీ



## మరో 15 ప్రత్యేక రైళ్లను ప్రకటించిన రైల్వే శాఖ

హైదరాబాద్,ఏప్రిల్15: వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీగా మారాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రైన్‌లో వెళ్లడమంటే సాహసమే అని చెప్పాలి. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించింది. ఏకంగా 15 రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. రైల్వే ప్రయాణీకులు తాకిడి నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా రైళ్ల సంఖ్యను పెంచారు. 15 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. వేసవిలో పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ మిగతా 2లో..

## పసుపు ధరలు పెరుగడంతో రైతుల ఆనందం

నిజామాబాద్,ఏప్రిల్15: పసుపు రైతులకు మంచి రోజులు వచ్చాయి. నిజామాబాద్ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో పసుపు ధర పలికింది. క్వింటాల్ పసుపు ధర రూ.20 వేలు దాటింది. మిగతా 12లో..



# సంపాదకీయం

## ఉచిత హామీలకు అంతం లేదా !

రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించాలి. అధికారం కోసం గడ్డి కరవడం సరికాదు. డబ్బులను తమ జేబులోంచి ఇస్తున్నట్లుగా చేతికి ఎముకే లేదన్నట్లుగా ఖర్చు పెట్టేస్తున్నారు. ఇలా చేయడం వల్ల రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. దీనిని ప్రజలు గుర్తించి అప్రమత్తం కావాలి. అలాంటి పార్టీలను, నాయకులను దూరం పెట్టకుంటే రాష్ట్రం అధోగతి పాలు కావడంతో పాటు, అభివృద్ధికి నిదులు లేకుండా పోతున్నాయి. జీతాలు సక్రమంగా ఇవ్వలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. ఈ ఎన్నికల్లో గతంకన్నామిన్న తీరులో ఇబ్బడిముబ్బడిగా డబ్బులు పందేరం చేసే పథకాలు ప్రకటిస్తున్నారు. పోటీపడి పెన్షన్లు, నగదు బదిలీ హామీలు గుప్పిస్తున్నారు. వీటన్నటికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారన్న ఆలోచన చేయడం లేదు. కేవలం అధికారంలోకి రావడమే లక్ష్యంగా హామీల వరదలు పారిస్తున్నారు. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓట్లు వేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమం పేరుతో చేసిన పందేరాల వల్ల రాష్ట్రాలు అప్పుల కుప్పగా మారింది. దీనిని నిలదీసేదెవరన్నది చూడాలి. కేంద్రం కూడా చేష్టలుడిగి అప్పులు చేసుకునే వెసులబాటు కల్పిస్తోంది. ఈ వినాశక విధానాల వల్ల అభివృద్ధి వెనక్కి పోతోంది. ఎన్ని పథకాలు ప్రవేశ పెట్టినా ఎన్టీఆర్ లాంటి వారు కూడా ప్రజాగ్రహంలో కొట్టుకు పోయారు. మొన్నటికి మొన్న తెలంగాణలో తనకు తిరుగులేదన్న కెసిఆర్ ప్రజాగ్రహానికి గురయ్యారు. పథకాల పేరుతో డబ్బులను పంచుతూ ఇదే సంక్షేమ రాజ్యం అని చెప్పుకుంటున్న తెలుగు రాష్ట్రాల సిఎంలు పథకాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. పథకాల పేరుతో ప్రజా ధనాన్ని వృధా చేయడం తగదు. ప్రధానంగా ఇరు తెలుగు రాష్ట్రాల్లో ముందు సబ్సిడీ బియ్యం పథకాన్ని సమీక్షించాలి. కిలోరూపాయి బియ్యం పథకంతో పాటు తెల్ల రేషన్ కార్డుల సంఖ్యను సమీక్షించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను బాగుచేసివుంటే ఆరోగ్యశ్రీల అవసరం రాదు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ కిలో రెండు రూపాయల బియ్యం పథకం ప్రవేశ పెడితే ఉమ్మడి ఎపిలో నాటి సిఎం కిరణ్ కుమార్ రెడ్డి కిలో రూపాయికే బియ్యం పథకం ప్రవేశ పెట్టారు. దీనిని కేవలం రాజకీయ లబ్ధికోసం మాత్రమే ప్రవేశ పెట్టిన సంగతి తెలుసు. దీంతో కోట్లాది రూపాయాలు వృధా అవుతున్నాయి. దీనిని గొప్పగా చెప్పుకోవడం.. ఇంటింటికీ సరఫరా చేయడం వంటి చర్యలు ప్రజాధనం వృధా చేయడం తప్ప మరోటి కాదు. ఇక తెలంగాణలో రైతుబంధు పేరుతో వ్యవసాయం చేయని వారికి కూడా సాయం అందించడం ద్వారా వేలకోట్లు వృధా చేశారు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులను అధికారంలోకి రాగానే తమ ఇష్టానుసారం ఖర్చు చేయడం దారుణం కాక మరోటి కాదు. అసలు రైతులను గుర్తించి ..పంటలు వేస్తున్నారా లేదా అని చూసి వారికి మాత్రమే సాయం చేయాలి. ఇకపోతే ఎపిలో సిఎం జగన్ డబ్బులను పంచడంలో ఆరితేరారు. నగదు బదిలీని నిరాఘాటంగా సాగిస్తూ ఇదే అభివృద్ధి అని నమ్మబలుకు తున్నారు. దీనికి విరుగుడుగా టిడిపి అధినేత చంద్రబాబు కూడా అంతకు మించి అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. అధికారంలోకి వస్తే అన్నీ ఉచితంగా ఇస్తామని చెబుతున్నారు. ఇంతకాన్న దారుణం ఉంటుందా అన్నదే ఆలోచించాలి. నిజానికి రాష్ట్రాలు ఇచ్చే ఉచిత హామీలను కంట్రోల్ చేయలేమని ఎన్నికలసంఘం తేల్చి చెప్పింది. దీనిని ఎవరు కంట్రోల్ చేయాలి. దీనిపై అజమాయిషీ ఎవరికి ఉండాలి. రాష్ట్రాలు ఇలా డబ్బులను పంచుతూ దానకర్ణుడిలా పోజులిస్తున్న నేతలను అడ్డుకునే దెవరు అన్నది ఆలోచనచేయాలి. కేంద్రమే దీనిని తమ పరిధిలోకి తీసుకోవాలి.రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు.. ఈ రెంటిని అనుసంధానిస్తూ ముందుకు సాగాలి. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భం గా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు ఉ న్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పు దోవపడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. ఆయా రాష్ట్రాల ఆర్థిక స్థితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షించుకునే అవకాశాలు ఉండాలి. రాష్ట్రాల బాగోగులు, సమస్యలు ప్రధాని నేరుగా చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశలను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు,విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్దన్న తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరుకాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. అలాగే కేంద్ర రాష్ట్రాల మధ్య ఉన్న అధికారిక సంబంధాలు వేరు. ఆర్థిక సంబంధాలు వేరు. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. పార్టీలు ఏవైనా అధికారంలో ఉన్నది ఎవరైనా కేంద్రంతో నిరంతరాయంగా అనుసంధానం అవుతూనే ఉండాలి. కానీ ప్రాంతీయ పార్టీల నేతలు తాము అనుకున్న పథకాలను అమలు చేస్తూ ఓటుబ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. దీనిని అడ్డుకునేదెవరు అన్నది దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. ఈ క్రమంలో ఆర్థిక క్రమశిక్షణ తప్పుతున్న వారిని కట్టడి చేయాల్సిందే. ఏ పథకమైనా చర్చించి తగు సూచనలు చేయాల్సిన బాధ్యత కేంద్రానికి ఉండకుంటే ..రాష్ట్రాలు దివాళా తీస్తాయని గుర్తించాలి. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్ల పాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించుకో లేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. అందుకే ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో బిఆర్ఎస్ నాయకత్వం విఫలమైంది. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలతో ప్రజలు కుటంబ పాలనక్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. ఈ క్రమంలో ఉచిత పథకాలు, డబ్బుల పందేరాలను ప్రకటించే నేతలను దూరం పెట్టాలి. అలాంటి నాయకులకు ఓటేస్తే మనకే ప్రమాదం అని గుర్తించాలి.

# వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీ

**మొదటిపేజీ తరువాయి..**

ప్రత్యేక రైళ్లు మే ఒకటో తేదీ నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు షెడ్యూల్ వారీగా రాకపోకలు కొనసాగిస్తాయని అధికారులు తెలిపారు. పాట్నా - సికింద్రాబాద్, హైదరాబాద్ - పాట్నా, దనపూర్ - సికింద్రాబాద్, దనపూర్ - బెంగుళూరు వంటి స్టేషన్ల మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. రైళ్లు, రిజర్వేషన్ వివరాలకు ఎస్‌సీఆర్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు అదనంగా ఏర్పాటు చేస్తున్న రైళ్ల వల్ల ప్రయాణీకులకు ఎంతో మేలు కలుగనుంది. వేసవి సెలవులు నేపథ్యంలో అనేక ప్రాంతాలకు, టూర్లకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. అందుకు అనుగుణంగా రైళు లేకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించిన దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోంది. అదనంగా 15 రైళ్లను నడపాలని నిర్ణయించడం వల్ల వేలాది మంది ప్రయాణీకులు సాఫీగా ప్రయాణం సాగించేందుకు అవకాశం కలుగుతుంది. ప్రతిరోజూ వందలాది మంది ఆయా ప్రాంతాలు గుండా ప్రయాణాలు సాగించడానికి అనువుగా ఈ నిర్ణయం దోహదం చేస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు.



# ఆరు గ్యారెంటీలపై సమాధానం ఇవ్వండి

**మొదటిపేజీ తరువాయి..**

కార్యాలయంలో కిషన్ రెడ్డి రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు, వరికి రూ.500 బోనస్, పంట నష్టపోయిన రైతులకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు ప్రస్తుతం లీడర్ లేదని, వాళ్ల కూటమికి టెంట్ లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ వచ్చినా, సచ్చినా పోయేదేంలేదని ఆయన చురకలంటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చినట్లు గుర్తు చేసిన ఆయన.. వెన్నుపోటు పొడవడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు ఎలాంటి కార్యాచరణ చేస్తారో చెప్పాలి. దళిత బంధు, గిరిజన బంధు పేరుతో కేసీఆర్ వెన్నుపోటు పొడిచారు. గత భారాస సర్కారు అడుగు జాడల్లోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోంది. రూ.2 లక్షల రుణ మాఫీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేసింది. బ్యాంకులు అన్నదాతలకు కొత్త రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో దళారుల వద్ద అధిక వడ్డీకి డబ్బులు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డికి దిల్లీకి వెళ్లడంలో ఉన్న శ్రద్ధ.. ధాన్యం కొనుగోలులో లేదు. ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు? పాత గ్యారంటీలు పక్కన పెట్టి తుక్కుగూడలో కొత్త గ్యారంటీలు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాహుల్ గాంధీ మరిచిపోయారా? వరికి రూ.500 బోనస్ ఒక్క రైతుకైనా ఇచ్చారా? కాంగ్రెస్ హయాంలో ఎరువులను బ్లాక్‌లో కొనేవారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక బ్లాక్



మార్కెట్‌కు అద్దుకట్ట వేశారు. ప్రస్తుతం ప్రతి రైతుకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంది' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# బిజెపికి మరో నేత రాజీనామా

**మొదటిపేజీ తరువాయి..**

పార్టీలో చేరారు. గతంలో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగిన బాపురావ్ ముందుగా కాంగ్రెస్ పార్టీలో చేరి వెనువెంటనే బీజేపీలోకి మారారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆ తరువాత ఎంపి టికెట్ కోసం ప్రయత్నం చేశారు. ఎంపి టికెట్ సైతం గోడం నగేష్ కు కేటాయించడంతో బిజెపిలో ఎలాంటి ఆదరణ లేకపోవడంతో మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కుచాడి శ్రీహరిరావ్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ సైతం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు పలువురు కౌన్సిలర్లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు కొనసాగడంతో పార్టీలో మంచి జోష్ కనిపిస్తోంది. అనుకున్న స్థాయిలో పార్లమెంటు ఎన్నికల్లో అధిక సీట్లు గెలుపొందే దిశగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి సీతక్క చక్రం తిప్పుతున్నారు. నిర్మల్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సైతం సైలెంట్ గానే ఉన్నారు. సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేరిక తర్వాత ఆయన జానారెడ్డి తో చర్చలు జరిపి పార్టీలో చేరేందుకు సిద్ధంకాగా.. నిర్మల్ డిసిసి అధ్యక్షుడు శ్రీహరిరావ్ తన అనుచరులు కాంగ్రెస్ పార్టీలో ఇంద్రకరణ్ రెడ్డిని చేర్చుకోవద్దంటూ ఆందోళనలు చేశారు. కాంగ్రెస్ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లారు. అప్పటినుండి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేరికకు గ్యాప్ వచ్చింది. ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలో ముధోల్, నిర్మల్, ఆదిలాబాద్, సిర్పూర్(టి) నాలుగు నియోజకవర్గాల్లో బిజెపి అసెంబ్లీ ఎన్నికల్లో 4 స్థానాలు కైవసం చేసుకోగా.. బిఆర్ఎస్ 2స్థానాలు, కాంగ్రెస్ ఒక స్థానంలో నిలిచింది. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని డి కొట్టడానికి, ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపు కోసం మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ ఉమ్మడి జిల్లాలో చక్రం తిప్పుతు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు చేపడుతూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి లు సైతం నేడో రేపు కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నాయి.



# లోక్‌సభలో 15 ఎంపి సీట్లు గెలిపించండి



**మొదటిపేజీ తరువాయి..**

కాంగ్రెస్ కార్యకర్తలు ఈ జెండాను వదల్లేదు. కాంగ్రెస్ పార్టీ పేదలకు, బీసీలకు టికెట్లు ఇచ్చి గెలిపించింది. వెనుకబడిన సామాజిక వర్గాలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్‌కు మించింది లేదు. నారాయణపేట మున్సిపాలిటీకి భూగర్భ డ్రైనేజీ మంజూరు చేస్తాం. రేవంత్ రెడ్డిని ఊడగొట్టాలని భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అంటున్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కావాలని ఆమె ఎప్పుడైనా మోదీని అడిగారా? మక్తల్- వికారాబాద్ రైల్వే లైన్ కావాలని డిమాండ్ చేశారా? అని రేవంత్ ప్రశ్నించారు. గడిచిన పదేళ్లలో కేసీఆర్ ఎంతమందికి రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చారో చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు మంజూరు చేశాం. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు కేటాయించాం. బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులివ్వాలి. వారికి న్యాయం చేసేందుకే బీసీ కులగణనకు తీర్మానం చేశాం. భారాస ప్రభుత్వం పదేళ్లపాటు ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. కేసీఆర్ పదేళ్లలోనే వందేళ్ల విధ్వంసాన్ని సృష్టించారు. పాలమూరు బిడ్డ, పేదోడి బిడ్డ సీఎం అయితే దొరలు ఓర్వలేకపోతున్నారని విమర్శలు గుప్పించారు. దొరలు మాత్రమే కుర్చీల్లో కూర్చోవాలా? పేద బిడ్డలు కూర్చోవద్దా? కేసీఆర్.. తర్వాత ఆయన కుమారుడు మాత్రమే సీఎం కావాలా? జైలులో ఉన్న బిడ్డను కాపాడుకునేందుకు భారాస పార్టీని మోదీకి తాకట్టుపెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల వద్ద ఉంచారు. భారాస ఓట్లన్నీ భాజపాకి మళ్లించాలని కేసీఆర్ చెబుతున్నారు. వందరోజులకే నన్ను గద్దె దించాలని కేసీఆర్ అంటున్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీని గద్దె దించాలని ఎందుకు అనడం లేదన్నారు. కాంట్రాక్టర్లకో.. జాగీర్దార్లకో.. జమీందార్లకో కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇవ్వలేదు..సాధారణ రజక కుటుంబంనుంచి వచ్చివారిని, ముదిరాజ్ లకు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నామన్నారు. రజకుడు కాంగ్రెస్ లో ఎమ్మెల్యే అయిండు.. మక్తల్ లో ముదిరాజ్ బిడ్డకు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నామన్నారు. కేసీఆర్ ముదిరాజ్ బిడ్డలకు ఒక్క టికెట్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. అందుకే వంద అడుగులు గోతిలో బీఆర్ ఎస్ ను పాలి పెట్టారని అన్నారు. కేసీఆర్ నిర్లక్ష్యానికి ముదిరాజులు నష్టపోయారన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పక్కనే కృష్ణానది పారుతున్న ఈ ప్రాంతానికి చుక్క నీరు లేదన్నారు. 4వేల కోట్లతో మక్తల్, నారాయణపేట్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ఈ ప్రాంతానికి న్యాయం చేస్తామని అన్నారు. ఎంతోకాలంగా నారాయణపేట్, కొడంగల్, పరిగి, వికారాబాద్ ప్రజలు రైల్వే లైన్ కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ను ఆనాడు కాంగ్రెస్ కేటాయించింది.. కాంగ్రెస్ , బీజేపీ కుట్రలు చేసి ఆపాయి.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వికారాబాద్ కృష్ణా రైల్వే లైన్ తెస్తామన్నారు. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ను ఓడించేందుకు మోదీ నుంచి కేసీఆర్ సుపారీ తీసుకున్నారని ఆరోపించారు. భువనగిరి, చేవెళ్ల, మహబూబ్ నగర్, జహీరాబాద్, మల్కాజ్‌గిరిలో బీజేపీని గెలిపించేందుకు ట్రై చేస్తున్నారని చెప్పారు. ప్రధానిగా మోదీ వచ్చి సిలిండర్ ను రూ.12 వందలు చేశారని విమర్శించారు. ప్రతి పేదవాని ఇంటికి కరెంట్ ఉండాలనే ఉద్దేశంతోనే ఉచిత కరెంట్ ఇచ్చామని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతి గ్రామాన ఇళు లేని వారికి ఇళ్లు ఇచ్చి ఆదుకుంది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. కేసీఆర్ ఊరించి..ఊరించి ఊరవుతల ఇండ్లు కట్టి ఒక్కరికి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు కలిసి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని అంటున్నారని ఎందుకు ఓడించాలో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన మూడు నెలల్లో ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేండ్లలో కేసీఆర్ విద్వాంసాలు సృష్టించారని అన్నారు. కేసీఆర్ తర్వాత కేటీఆర్ ముఖ్యమంత్రి కావడానికి ఇదేమైన రాచరికపు వ్యవస్థనా అని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డలు ముఖ్యమంత్రులు కావద్దా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. నారాయణపేటలో కాంగ్రెస్ జనజాతర భారీ బహిరంగ సభకు జనాలు భారీగా హాజరయ్యారు. ఈ సభలో ఎటుచూసినా జనాలే కనిపించారు. సభలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. తెలంగాణలో 15 ఎంపీ సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రిగా చేస్తానని మాటిచ్చారు. మాదిగల వర్గీకరణ జరగాల్సిందే.. వారికి న్యాయం జరగాల్సిందేనని భవిష్యత్‌లో మాదిగలకు మరిన్ని పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ ఏకమై సరితయాదవ్‌ను ఓడించారని.. ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ జెండాను వదలలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్లు, శ్రీమంతులకు టికెట్లు ఇవ్వలేదని విషయాన్ని ఈ సభావేదికగా రేవంత్ వెల్లడించారు.

# రైతులకు గుడ్ న్యూస్..

**మొదటిపేజీ తరువాయి..**

సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక హామీలను ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు 15 ఎంపీ స్థానాలు గెలిపిస్తే ముదిరాజ్ వ్యక్తికి మంత్రిగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ దొరలకు, పెత్తందారులకు మాత్రమే టికెట్ ఇవ్వదని.. అన్ని వర్గాల వారికి టికెట్ ఇచ్చి గెలిపించిందని గుర్తు చేశారు. రాష్ట్ర జనాభాలో ముదిరాజ్ లు 10 శాతం మంది ఉంటే.. కేసీఆర్ కేవలం ఒక్కరికి మాత్రమే సీటు ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం కేసీఆర్ పట్టించుకోలేదు కనుకనే.. వంద అడుగుల గోతిలో బీఆర్ఎస్ ను పాతిపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణ పేట జిల్లాలో కాంగ్రెస్ నిర్విహించన జనజాతర సభలో ముఖ్యమంత్రి ప్రజలకు ఈ హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం మహబూబ్ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తోందని సీఎం తెలిపారు. పక్కనుంచే కృష్ణా నది పారుతున్నా సరే బీఆర్ఎస్ పట్టించుకోకపోవడంతో.. చుక్క నీరు లేకుండా పోయిందన్నారు. అందుకే రూ.4వేల కోట్లతో మక్తల్, నారాయణపేట్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి%ొ% లక్షా 30 వేల ఎకరాలకు నీళ్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. నారాయణపేట్, కొడంగల్, పగిరి, వికారాబాద్ ప్రజలు రైల్వే లైన్ కోసం ఎదురు చూస్తున్నారని దాన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని సీఎం మాటిచ్చారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ను కేటాయించిందని.. కానీ బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేసి దాన్ని ఆపించిందని అన్నారు. అయితే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వికారాబాద్-కృష్ణా రైల్వే జోన్ తీసుకువస్తామన్నారు.



# ఎన్నికలు ముగిసే వరకు సరిహద్దుల్లో నిఘా

**మొదటిపేజీ తరువాయి..**

చోటుచేసుకోకుండా పూర్తయ్యేందుకు మరింత సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు నిర్ణయించాయి. తెలుగు రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సచివాలయంలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల సమన్వయ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ సీఎస్ శాంతి కుమారి, ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి, ఇతర



అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. మే 13న పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఇప్పటికే సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ వస్తువులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశాం, శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయి. ఇదే వాతావరణాన్ని పోలింగ్ ముగిసే వరకు మరింత పకడ్బందీగా కొనసాగించేందుకు రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల స్థాయి సమావేశం దోహదపడుతుంది. గోవా, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి అక్రమ మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు రాకుండా సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల్లో మరింత అప్రమత్తత అవసరం. పోలీసులు 36, ఆటవీ శాఖ 3, ఎక్సైజ్ 8, వాణిజ్యపన్నుల శాఖ 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాయి. 224 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో 24 గంటలూ పటిష్ఠ గస్తీని ఏర్పాటు చేశాం. తెలంగాణలో తీవ్రవాద ప్రాబల్యం లేదు. ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టుల కార్యకలాపాలు జరగకుండా ఇరు రాష్ట్రాల పోలీసులు, కేంద్ర బలగాలు సమన్వయంతో పనిచేస్తున్నారు'అని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. తెలంగాణతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నామని ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ డీజీపీ రవి గుప్తా, అదనపు డీజీలు శివధర్ రెడ్డి, మహేష్ భగవత్, ఏపీ అదనపు డీజీ డా. శంకబ్రత బాగ్చి, ఏపీ వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా. రజత్ భార్గవ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది వర్షాలే.. వర్షాలు

**మొదటిపేజీ తరువాయి..**

నాలుగు నెలల కాలానికి గతంలో కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నాలుగు నెలల దీర్ఘకాల సగటు వర్షపాతం 87 సెంటీమీటర్లతో పోల్చితే.. వచ్చే నైరుతి



రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం దేశంలో నమోదవ్వవచ్చని ఐఎండీ అంచనా వేసింది. ఈ విషయాన్ని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ సోమవారం వెల్లడించారు. 1951 నుంచి 2023 వరకు ఉన్న డేటా ప్రకారం లానినా, ఎల్‌నినా పరిస్థితుల కారణంగా దేశంలో 9 సార్లు అధిక వర్షపాతం నమోదైందన్నారు. గత నాలుగేళ్లలో రుతుపవనాలను సీజన్‌ను చూసుకుంటే.. సాధరణ, సాధరణం కంటే ఎక్కువగానే వర్షపాతం నమోదైనట్లు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది కూడా లానినా పరిస్థితుల కారణంగా దేశంలో అధిక వర్షపాతం నమోదవుతుందన్నారు. వాయువ్య, ఈశాన్య, తూర్పు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో మినహా.. దేశంలోని అన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు కురుస్తాయన్నారు. గత ఏడాదిలా కాకుండా ఈ సంవత్సరం.. జూన్ నెల నాటికి దేశవ్యాప్తంగా రుతుపవనాలు విస్తరిస్తాయన్నారు. నైరుతి రుతుపవనాలు సీజన్‌లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు.

# ఎలక్టోరల్ బాండ్స్‌పై రివ్యూ పిటిషన్

**మొదటిపేజీ తరువాయి..**

ఉల్లంఘిస్తోందన్న సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయవాది మాథ్యూస్ జె. నెడుంపర సోమవారం ఈ రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. నల్లధనాన్ని అడ్డుకునేందుకు ఆర్థిక చట్టంలోని సవరణలతో పార్లమెంటు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని పిటిషన్‌లో తెలిపారు. ఈ పథకం నల్లధనాన్ని పూర్తిగా నిర్మూలించలేకపోయినప్పటికీ, దాతల విషయంలో గోప్యతను పాటించడం ద్వారా కొంత మేర పారదర్శకంగా ఉందని పేర్కొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నూతన మండల అధ్యక్షులు ఎన్నిక

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్15:
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ వివిధ కారణాలతో మండల అధ్యక్షులు రాజీనామాలు కొనసాగించారు. ఈ సందర్భంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు పదవులు అనుభవించిన నాయకులు పార్టీ పరాజ్యం తర్వాత ఇతర పార్టీలో చేరడం బాధాకరమని అన్నారు.ఈ సందర్భంగా మద్దూరు మరియు కొత్తపల్లి మండల కేంద్రాలకు నూతన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులను ఏకగ్రీవంగా



నియమించారు.మద్దూరు మండల అధ్యక్షునిగా వంచర్ల గోపాల్,కొత్తపల్లి మండల అధ్యక్షునిగా మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ పరాజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారని, ఆరోపించారు.కావున బిఆర్ఎస్ కార్యకర్తలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కావద్దని మీకు నేను అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యండి.సలీం,మాజీ మార్కెట్ కమిటీ చెర్మాన్ వీరారెడ్డి,ఎకె.రాజు,అశప్ప,గోపాల్,మల్లేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేరికలతో బిజీ అయిన కాంగ్రెస్

నేరడిగొండ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్, దిశా నిర్దేశాల మేరకు బోథ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, ఆధ్వర్యంలో మండలంలోని బిజెపి నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో





చేరారని పేర్కొన్నారు, చేరిన వారిలో తొడుసం శంకర్, బిజెపి ఎస్టీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి, సోసైయ్య హిరాసింగ్,బిజెపి మండల కన్వీనర్, సోలంకి ప్రశాంత్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలను సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీకి ఆకర్షితులమయ్యామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.
నిర్మల్ లో బీఆర్ఎస్ కు బిగ్ షాక్.

## సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్లో చేరిన మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు

నిర్మల్ ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి )
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్మల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు ఆ పార్టీ నాయకులు భారీ షాక్ లు ఇస్తున్నారు. నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,ఉమ్మడి జిల్లా ఇన్చార్జి







మంత్రి సీతక్క, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేస్తామని అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం లో 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి:మాజీ మంత్రి హరీష్ రావు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:
నారాయణపేట జిల్లా కొస్గి మున్సిపల్ కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్ పంక్షన్ హాల్లో బిఆర్ఎస్



కొడంగల్ నియోజకవర్గ మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.కొడంగల్ నియోజకవర్గం కార్యకర్తల సన్నాహక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు "తన్నీరు హరీష్ రావు, మరియు మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.పార్లమెంట్ ఎన్నిక చాలా ముఖ్యం కాబట్టి ఎంపీగా మన్నే శ్రీనివాస్ రెడ్డి గెలవడం ఎంతో ముఖ్యం అని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ నిజ స్వరూపం నాలుగు నెలల్లో బయట పడిందిని అన్నారు.ప్రజల్ని కాంగ్రెస్ పార్టీ నట్టేట ముంచింది అన్నారు.బిజెపి పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని ఆరోపించారు.పేదల నడ్డి విరిచింది అన్నారు.పేదరికం పెరిగింది, ఆకలి పెరిగింది అన్నారు.పదేళ్ల బిజెపి పాలనలో బాగుపడ్డ వారు ఎవరు లేరన్నారు.బీజేపీ ప్రభుత్వం దేశంలో 157 మెడికల్ కళాశాల ఇస్తే, ఒక్కటి కూడా తెలంగాణకు ఇవ్వలేదు అన్నారు.కేసీఆర్ మాత్రం మన పిల్లలు మన జిల్లాలో చదవాలని నారాయణ పేటలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారు.కెసిఆర్ పాలించినన్ని రోజులు ఏ ఒక్కరూ బిందెలు పట్టుకొని రోడ్డు మీదకు రాలేదు.ఇప్పుడు నీటి కష్టాలు, బిందెలు కనిపిస్తున్నాయి హరీశ్ రావు ఆరోపించారు.హామీలు అమలు చేయని కాంగ్రెస్ ఇంటి వద్దకు వస్తే,ఓటు వెయ్యవద్దు అన్నారు. బీ అర్ యస్ ఎంపీలను గెలిపించండి. వాళ్ళను ప్రశ్నించే బాధ్యత మేము తీసుకుంటాం అన్నారు.నిరుద్యోగులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ.నిరుద్యోగ భృతి అని మాట తప్పిందని ఆరోపించారు.చదువుకొనే కాలేజి బాలికలకు స్కూటీ ఇస్తా అని మాట తప్పింది కాంగ్రెస్ ప్రభుత్వం.రుణమాఫీ చేస్తా అని మాట తప్పింది కాంగ్రెస్ ప్రభుత్వం...2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వడంలో మోసంచేసింది బీజేపీ ప్రభుత్వం,గ్యాస్ సిలిండర్ వెయ్యి పెంచి ఎలక్షన్ వచ్చేసరికి వంద దించుతారా...ఇక్కడ పోటీ చేసే బిజెపి,కాంగ్రెస్ అభ్యర్థుల మాటలకు హద్దు అదుపు లేదు....ఇక్కడ పోటీ చేసే మన అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి స్థానిక వ్యక్తి మన మహబూబ్ నగర్ ఇక్కడే ఇల్లు ఉంది ఇక్కడే కుటుంబం ఉంది. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.నిజం ఏంటంటే బిజెపి,కాంగ్రెస్ ఇద్దరు కలిసి బీ ఆర్ ఎస్ ను ఓడించే ప్రయత్నం చేస్తున్నాయి అన్నారు.అబద్ధాలు ప్రచారం చేసి గెలవాలనుకునే వారికి తగిన బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీలు అని అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చింది. రెండు లక్షల రుణమాఫీ చేయలేదు .వరికి 500 బోనస్ ఏమైంది .రైతు భరోసా కింద 15వెయ్యిలు ఎక్కడపోయింది .కేసీఆర్ ఇచ్చే పథకాలు అన్ని బంద్ అయినవి . రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో అయిన పథకాలు





అందడం లేదు.అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని తరిమి కొట్టండి.కొడంగల్ లో ఫార్మా సిటీ కోసం హకిమ్ పేట, పోలేపల్లి, రైతులకు చెందిన భూములను బలవంతం గా గుంచు కుంటుండ్రని రైతులు నాకు లేఖ ఇచ్చారు. రైతులు ఎవ్వరు కుడా బాధ పడవద్దు. ఆ బాధిత రైతుల పక్షాన అవసరం అయితే అసెంబ్లీ లో కొట్లాడుతా. చట్ట ప్రకారం వారికి అండగా ఉంటూ న్యాయ పరమైన మద్దతు ఉ ంటుందన్నారు. మహబూబ్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి,మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి.కొడంగల్ నియోజకవర్గం లోని అన్ని మండలాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్

### -బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన రాములుకు బుద్ధి చెప్పాలి
### -మీడియా సమావేశంలో బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు. రమేష్ గౌడ్

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):
గత%శీ%లో బిఆర్ యస్ పార్టీ ద్వారా ఎంపి అయి పార్టీకి ద్రోహం చేసి మళ్ళీ మన ముందుకు వస్తున్న పి.రాములు, భరత్ లకు బుద్ధి చెప్పాలని...తను పుట్టిన గడ్డకు, ప్రజలకు సేవ చేయాలని మనముందుకు వస్తున్న మాజీ ఐపిఎస్ అధికారి బిఆర్ యస్ పార్టీ నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఆశీర్వదించాలని బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రచారంలో దూకుడు పెంచిన ఆర్ యస్.ప్రవీణ్ కుమార్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తూ నాయకులను,కార్యకర్తలను కలుపుకుని ప్రచారంలో ముందున్నారని అన్నారు.మాజి ఐపిఎస్ అధికారి ప్రభుత్వ సర్వీసులో వృత్తికే వన్నె తెచ్చి మంచి అధికారిగా ప్రశంసలు అందుకొని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో రెసిడెన్షియల్ పాఠశాలలో దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత ప్రవీణ్ కుమార్ ది అని కొనియాడారు.5ఏండ్లు ఎంపిగా వుండి కేవలం ఆరు ప్రశ్నలు అడిగిన పి.రాములు కుమారుడు



600ప్రశ్నలు అడిగి మన ప్రాంత అభివృద్ధికి తొడుపడతారా అని? ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు.వలసజీవి, పైరవీకారు అయిన మల్లు రవి గత%శీ%లో ఎంపిగా రెండు సార్లు పని చేసి ఒక్క అభివృద్ధి ప్రాజెక్టు అయినా సాదించాడా అని ప్రశ్నించారు. కేవలం డిల్లీలో పైరవీలు చేస్తూ, నాయకులను లాబింగ్ చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసిన మల్లురవి వల్ల మనకు లాభం ఉండదని అన్నారు.కాబట్టి విద్యావంతుడు మన ప్రాంత సమస్యల పట్ల అవగాహన ఉన్న ప్రవీణ్ కుమార్ ను ఆశీర్వదించాలన్నారు.ప్రజల గొంతుకై మనకోసం మన పిల్లల భవిష్యత్తు కోసం పోరాడే ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### ఆర్.యస్ ప్రవీణ్ కుమార్ ప్రచార షెడ్యూల్

వనపర్తి నియోజకవర్గ ప్రచారంలో భాగంగా 16న ఉదయం 10గంటలకు ఖిల్లా ఘనపురం మండల సమావేశంలో పాల్గొంటారని,సాయంత్రం 4గంటలకు జిల్లా కేంద్రంలోని హరిజన వాడ, కాశింనగర్ చౌరస్తా నందు కార్నర్ మీటింగ్ నందు పాల్గొంటారని వెల్లడించారు.అలాగే సాయంత్రం 6 గంటలకు రాజీవ్ చౌరస్తా ఎస్బిఐ రోడ్డు నందు కార్నర్ మీటింగ్ నందు పాల్గొంటారని,కాబట్టి ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ పత్రికా సమావేశంలో మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జిల్లా నాయకులు జాతృనాయక్, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి,కౌన్సిలర్ కంచెరవి,జోహేబ్ హుస్సేన్, పాషా, చిట్యాలరాము, రాంచందర్, రమేష్,తోటశ్రీను పాల్గొన్నారు.

## పల్లె దావఖాన ప్రారంభం ఎప్పుడో!

### పట్టించుకోని ప్రజాప్రతినిధులు.. భవనం పూర్తయినా ప్రారంభానికి నోచుకోని తీరు
### జిపి భవనంలో కొనసాగుతున్న పల్లె దావఖాన
### అధికారుల అశ్రద్ధతో ప్రజలకు అందుబాటులోకి రాని పల్లె దావఖాన

నేరడిగొండ ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి ):
పల్లె దవాఖానా భవన నిర్మాణం పూర్తి అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోక నిరూపయోగంగా ఉంది, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ పల్లెల్లోని ప్రజలకు మెరుగైన సౌకర్యాల తో పాటు వైద్యము సకాలంలో ఇంటి వద్దనే అందించాలనే ఉ ద్దేశంతో పల్లెల్లో పల్లె దావఖానాలు ఏర్పాటు చేశారు, ఆరోగ్య సిబ్బందిని నియమించినప్పటికీ సరైన వసతులు లేక,పక్కా భవనాలు పూర్తయిన ప్రారంభనికి నోచుకోక ఈ ప్రాంత ప్రజలకు వైద్యం సకాలంలో అందక సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే పరిస్థితి దాపురించిందని ప్రజలు పేర్కొంటున్నారు , నేరడిగొండ మండల కేంద్రంలో 24 గంటలు పని చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది మండలంలోని 32 గ్రామపంచాయతీలకు క్లస్టర్ వైజ్ గా నిర్వహించి ఐదు పల్లె దావఖాన లను ఏర్పాటు చేశారు, వాంకిడి గ్రామంలో నూతన భవనాన్ని నిర్మించడం జరిగింది, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ఈ దావఖాన ప్రారంభమైతే మా ఆరోగ్య రీత్యా అన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులో లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు, పల్లె దావఖాన భవన నిర్మాణాము పూర్తయి నెలలు గడుస్తున్న ప్రారంభానికి నోచుకోవడం లేదని ఈ ప్రాంత ప్రజలు వైద్యం కోసం ఇరువై కిలోమీటర్ల దూరం అయిన నిర్మల్ కేంద్రానికి రోజు వెళ్లి రావడం జరుగుతుందని అన్నారు, ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్య తీసుకుని పూర్తయిన భవనాన్ని ప్రారంభించి ఇక్కడి ప్రజల సౌకర్యార్థం పల్లె దావఖానను త్వరలో ప్రారంభించాలని స్థానిక ఈ ప్రాంత ప్రజలు



కోరుతున్నారు, ఈ విషయమై స్థానిక వైద్యాధికారిని సంప్రదించగా, కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు పూర్తి చేసి సంబంధిత శాఖకు అప్పగించలేదు, జిల్లా వైద్యాధికారులతో సంప్రదించి త్వరలోనే పల్లె దావఖాన ను ప్రారంభిస్తామని అన్నారు,ఇంకా ఏమైనా మిగిలిపోయిన పనులు ఉన్నట్టయితే కాంట్రాక్టర్కు చెప్పి పనులు పూర్తికావిస్తామని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు..

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి
నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా బి ఆర్ ఎస్ నాయకుడు కార్యకర్తలు పెద్ద శంకరంపేట్ మండల్ లోని



టిఆర్ఎస్ సీనియర్ నాయకులు విగ్రాం వేణుగోపాల్ గౌడ్ దాదిగారి గంగాధర్ ఎంపీటీసీ విగ్రాం సుభాష్ గౌడ్. కమలాపూర్ ఎంపీటీసీ రాజేశ్వరి దేశ్పాండే కమలాపూర్ మాజీ సర్పంచ్ కుంట్ల రాములు కొత్తపేట్ మాజీ సర్పంచ్ శంకరయ్య కొత్తపేట్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఎర్ర మహేశ్వర గౌడ్ పల్లె పోయిన పున్నయ్య తోపాటు 600 మంది కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి శంకరంపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయిని మధుసూదన్ దానం పల్లి నారా గౌడ్ శంకరంపేట్ సర్పంచ్ సత్యనారాయణ శంకరంపేట్ ఉప సర్పంచ్ దశరథ్ నాయకులు పాల్గొన్నారు

## దాహార్తి తీర్చేందుకు 'చలివేంద్రాలు' దోహదం : ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకట రెడ్డి

మౌలాలి, ఏప్రిల్ 15,(ప్రజాజ్యోతి):
మండు తున్న వేసవి ఎండల్లో ప్రజలకు దాహార్తి తీర్చేం దుకు చలివేంద్రాలు ఎంతో దోహద పడతా యని ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ధీన్ దయాళ్ సేవా కేంద్రం ఆధ్వర్యంలో వినాయక్ నగర్ చౌరస్తాలో నూత నంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన, దీన్ దయాళ్ సేవా కేంద్రం




చైర్మన్ వడ్డి సుబ్బరావ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ సేవా ధృక్పథంతో ముందుకు వెళ్ళాలని సూచించారు.ఎండలు విపరీతంగా ఉన్న ఈ కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసి తద్వారా చల్లని మంచి నీటితో పాటుగా మజ్జిగ పంపిణీ చేయడం ఎంతో పుణ్య కార్యమన్నారు. ఈ సందర్భంగా ఆయన, దీన్ దయాళ్ సేవాకేంద్ర చైర్మన్ ను, సభ్యులనం అభినం దిస్తూ వారి సేవలను కొనియాడారు.ఈ కార్య క్రమ నిర్వాహకులు,దీన్ దయాళ్ సేవా కేంద్రం చైర్మన్ వడ్డి సుబ్బరావ్, ఫౌండర్ ప్రెసిడెంట్ తీపి రెడ్డి సోమిరెడ్డి, అధ్యక్షుడు జూలూరి వెంకటేష్ లు మాట్లాడుతూ.. ఎండలు విపరీతంగా ఉన్నందునా వేసవి కాలం పూర్తయ్యే వరకు ఈ చలివేంద్రంలో ప్రతి రోజు స్వచ్ఛమైన చల్లని మంచి నీరు,మజ్జిగ అందించనున్నట్లు తెలి పారు. ప్రజలు, ప్రయాణి కులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు.తాము చలివేంద్రం ప్రారంభించిన తొలి రోజే ప్రజల నుంచి విశేష స్పందన లభించిం దని సంతోషం వ్యక్తం చేశారు.ఈ చలి వేంద్రంలో మొదటి రోజు 500 మందికి మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ,దీన్ దయాళ్ సేవా కేంద్రం ఆర్గనైజింగ్ సెక్రెటరీ నరసింహ మూర్తి,సెక్రెటరీ రామకృష్ణ, కోశాధికారి రవీంద్రనాథ్, బీజేపీ, బీజేవైఎం,ఎబివిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేసవి లో త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలి

మహబూబ్ నగర్ ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )

వేసవిలో త్రాగు నీటి సరఫరా పై గ్రామాలు, పట్టణాల్లో నిరంతరం పర్యవేక్షించి త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమికృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని కలెక్టర్ కార్యాలయం నుండి వెబెక్స్ ద్వారా మండల, ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, మిషన్ భగీరథ ఎ.ఇ.లు,డి. ఈ .లు,ఎం.పి. ఓ లతో జిల్లా కలెక్టర్ త్రాగు నీటి సరఫరా పై మండలాలు, పట్టణాలు వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.డి.ఎఫ్ ద్వారా మంజూరు చేసిన త్రాగు నీటి సంబంధిత బోర్ వెల్, లు, మోటార్ లు, పైప్ లైన్ పనులు ప్రగతి లో నున్నవి కూడా వారం రోజుల్లోగా వెంటనే పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో 186 పనులు మంజూరు చేసినట్లు, పనులన్నీ ప్రగతి లో నున్నట్లు, వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. బోర్ వెల్ ఏర్పాటు చేసిన చోట మోటార్ 24 గంటల్లో బిగించాలని అన్నారు. ఏ. ఈ.లు,డి. ఈ.లు పనులపై దృష్టి పెట్టాలని సూచించారు.
త్రాగు నీటికి సమస్య పనులు క్షేత్ర స్థాయి లో పర్యవేక్షించాలని, పనులు ఉన్న చోట,భూగర్భ జలాల నివేదిక ప్రకారంగా బోర్లను ఫ్లషింగ్ డిపెనింగ్ చేయాలని,గేట్ వాల్స్, మోటార్లను,




చేతి పంపులు,మరమ్మతులు చేయాలని, పైపులైన్ల లీకే జీలు సరి చేయాలని ఆదేశించారు. అధికారులు త్రాగునీటిపై సమన్వయం చేసుకుని పనిచేయాల న్నారు. మిషన్ భగీరథ ద్వారా డిమాండ్,సరఫరా లో పట్టణాలు, గ్రామాల్లో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలన్నారు.
నల్లాల నుండి వచ్చే నీటిని వృథా కాకుండా, చర్యలు చేపట్టాలన్నారు. త్రాగు నీటి ట్యాంక్ లు బ్లీచింగ్ పౌడర్ ద్వారా క్లోరినేషన్ చేయాలని, త్రాగు నీటి సరఫరా పై గ్రామాల్లో నిర్వహించే రిజిష్టర్ లలో నమోదు చేయాలని సూచించారు. మండల ప్రత్యేక, అధికారులు, గ్రామాల్లో, సందర్శించి,నల్లా కనెక్షన్స్, మిషన్ భగీరథ పైప్ లైన్, మరియు బోర్ల ను, పరిశీలించాలన్నారు. ఎండాకాలం లో ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా, నిరంతరం,సమస్య ఉన్న చోట్లలో, ఎ.ఇ.లు, డి.ఇ. లు సందర్శించి సమస్య రాకుండా చూడాలని అన్నారు.
మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీటి సోర్స్ నుండి గ్రామం లోని ఓ హెచ్.ఎస్.అర్ కు త్రాగు నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మండల, గ్రామ ప్రత్యేక అధికారులు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎం.పి.డి.ఓ.లు, సమన్వయము చేసుకుంటూ వేసవి లో రెండు నెలల పాటు అప్రమత్తంగా అంటూ త్రాగు నీటి సరఫరా సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవి కాలం లో మొక్కలు ఎండి పోకుండా వాటరింగ్ చేయాలని ఆదేశించారు జంతువులకు త్రాగు నీటి ని అందించాలి, ప్రతి రోజు, పల్లె ప్రకృతి వనాలకు, అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ లో నాటిన మొక్కలు ఎండిపోకుండా, నీటిని అందించాలని, ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఎస్. మోహన్ రావు, డి.పి. ఓ వెంకటేశ్వర్లు ,డి.అర్.డి. ఓ నర్సింహులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## కాంగ్రెస్ పార్టీని వీడి కమలంలో చేరుతున్న పండుగ ప్రదీప్ రెడ్డి



మిడ్జిల్ ఏప్రిల్ 15 ( ప్రజాజ్యోతి బ్యూరో )

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండుగ ప్రదీప్ రెడ్డి త్వరలో పార్టీ మారనున్నారు. పాలమూరు పార్లమెంటు బిజేపి పార్టీ అభ్యర్థి డికే అరుణ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో ఇటీవల జరిగిన విభేదాల కారణంగానే ఆయన పార్టీ మారుతున్నట్లు సమచారం.

## బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొన్న డీకే అరుణ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమ వారం బిజేపి ఎంపి అభ్యర్థి డీకే అరుణ నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని కందన్ పల్లి



గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను అఖండ మెజారిటీతో విజయం సాధించేలా ఆశీస్సులు అందించాలని హనుమంతుడిని వేడుకున్నారు. కందన్ పల్లి గ్రామంలో బొడ్రాయి మహోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన అరుణకు గ్రామస్థులు, స్థానిక బీజేపీ నేతలు మంగళ హరతులు, బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది.

## ఘనంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు

కల్వకుర్తి, ఏప్రిల్ 15( ప్రజాజ్యోతి) :

నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పట్టణములోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య మహాసభ ,వాసవి క్లబ్ ,క్లాస్మేట్ క్లబ్ మరియు ఆవోప ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి కేకును కట్ చేశారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన



కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శివ్వ జగదీశ్వర్ ,అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్ళపల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి రాజయ్య, ఉపాధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు ,పొలిటికల్ చైర్మన్ వాస శేఖర్, సతీష్, కల్వ రమేష్, సంబు సుధాకర్, ఇరువెంటి రమేష్ ,గందె రవి, కొండూరు కృష్ణయ్య, అప్పయిపల్లి శ్రీనివాసులు ,శోభన్ బాబు,నర్సింహులు, బాదం రఘు, గౌరయ్య, పోల విజయ్, శంకర్ , దుగ్గి అశోక్, సామల రమేష్ , రాజేష్ మరియు డా. శ్రీను తో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరా చేసేందుకు యుద్ధ ప్రాతపదికన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

- తాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి
- సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):

వేసవి నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రానీయకుండా అన్ని




రకాల చర్యలు తీసుకొవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రానీయకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలని, రానున్న రోజుల్లో ప్రజల తాగునీటి అవసరాలకు తగ్గట్టు తాగునీటి సరఫరా చేసేందుకు యుద్ధ ప్రాతపదికన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. అలాగే ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా బోర్లు, పుంపు సెట్ల మరమ్మత్తులు సైతం పూర్తి చేసుకోవాలని, తాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి కిచ్చారెడ్డి, ఎంపిడిఓ, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ విజేత పంచలింగాల

అలంపూర్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 15:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో ఈనెల 13 ,14





తేదీలలో న్యూ ప్లాట్స్ పాఠశాల ఆవరణంలో యువకులు కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు.14వ తేదీ రాత్రి 11:28 గంటల వరకు కబడ్డీ పోటీలు కొనసాగాయి.కబడ్డీ టోర్నమెంట్లో మొదటి విజేతగా పంచలింగాల టీం, రెండో విజేతగా కర్నూలు జిల్లా అల్లూరు టీం, మూడో విజేతగా పారుమంచాల టీంలు గెలుపొందాయి.మొదటి బహుమతిని జోగులాంబ గద్వాల జిల్లా వందేమాతరం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు కే చిన్నయ్య రిటైర్డ్ ఎస్ ఐ రూ.10.000/- లను అందజేశారు.రెండో బహుమతిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న డి రాజు రూ.5000/- లను డి.రాజు అందజేశారు.
మూడో బహుమతిని సంతోష్ నగర్ కాలనీకి చెందిన డి.సురేష్ (మటన్) రూ.3000/- లను అందజేశారు.ఎంఈఓ అశోక్ కుమార్, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి రమేష్, చిన్న మద్దిలేటి, నిర్వాహకులు పిఈటి బలగం నాగరాజు,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఎస్. ఆశన్న క్రీడాకారులను అభినందించారు. జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో రెండు సార్లు ఛాంపియన్ గా నిలిచిన భాను వాసిరెడ్డి మండల పరిధిలోని కోనేరు గ్రామానికి చెందినవారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో క్రీడాకారులకు కొదువ లేదన్నారు. మొత్తం 28 టీములు కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొన్నాయి. మాంటిసోరి పాఠశాల యాజమాన్యం వారు క్రీడాకారులకు భోజనాలు ఏర్పాటు చేశారని, వారికి ధన్యవాదాలు తెలిపారు. అఫీషియల్ గా డి.అజయ్,లింగం,జి.బాబులు వ్యవహరించారు. ఎస్ పరశురాముడు, ఆర్.ప్రశాంత్ నాని, విల్సన్, సుధీర్, పవన్, చందు, విశ్వనాథ్ తదితరులు సహకారం అందించారు.

## పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ సమగ్రాభివృద్ధి

కాంగ్రెస్స్ పార్టీ ది అసమర్ధ పాలన.. నాణ్యమైన విద్య వైద్యం అందిస్తా

మార్నింగ్ వాక్ లో చాయి పే చర్చ లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

కల్వకుర్తి ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర%శ% లో కేసీఆర్ పాలనలో సబండ వర్గాల సమగ్రాభివృద్ధి జరిగిందనీ బి ఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పెరిన్నారు.





సోమవారం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కల్వకుర్తి పట్టణంలోనీ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానం, ప్రభుత్వహౌ జూనియర్, మైదానంలో మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని,నాలుగు నెలల అబద్ధపు హామీల కాంగ్రెస్ పాలనను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని,నాగర్ కర్నూలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను పూర్తిగా విస్మరించి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సాగు నీటిని రైతులకు అందించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేశారని ఆయన అన్నారు.నేడు కరెంట్ కోతలు ఒక లైపు ఎందుతున్న పంటలు ఒక వైపు తో రాష్ట్రంలో రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అనంతరం కల్వకుర్తి బస్టాండ్ ఎదురుగా ఉన్న పాపయ్య హెూటల్, నాగర్ కర్నూల్ రోడ్డులోని జిబిఎం ఫుడ్ కోర్టులోహస్థానికులతో కలిసి చాయ్ పే చర్చలో పాల్గొన్నారు. హెూటల్ లో టిఫెన్ లను తయారు చేశారు..కార్యక్రమంలో ఆయనతోపాటు కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మధు మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు జంగయ్య , శ్రీనివాస్ యాదవ్,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మనోహర్ రెడ్డి, జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ , యుత్ అధ్యక్షుడు వట్టెపు కిషోర్, బన్నె శ్రీధర్ ,చెదురువెల్లి వెంకటయ్య గౌడ్, తాండ్ర ఈశ్వరయ్య ,ఆనంద్ గౌడ్, గోపాల్, సూరి ,కౌన్సిలర్ సైదులు గౌడ్,శ్రీనివాస్,మధు,ముత్యాల నాయకులు రమేష్,కనుక సత్యనారాయణ,ఆంజనేయులు, బంగారు ,రామకృష్ణ, స్థానిక భారాస ,గోపాల్ గోకమల్ల రాజు,స్వేరోస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి మోడీ నాయకత్వమే శ్రీరామరక్ష

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్

నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని మోడీకి కానుకగా ఇవ్వాలి

బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ నరసింహ

ఇంటింటికి మోడీ గ్యారెంటీ ఎన్నికల ప్రచారం ప్రారంభించిన బిజెపి నాయకులు

కల్వకుర్తి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)

దేశానికి మోడీ నాయకత్వమే శ్రీరామరక్ష అని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం కల్వకుర్తి



పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో 14,22 వార్డులలో ఈరోజు బిజెపి కేంద్ర పార్టీ ఆదేశానుసారం ఇంటింటికి మోడీ గ్యారెంటీ కరపత్రాలను పంచుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని పార్లమెంట్ ఎన్నికలలో దేశ ప్రజలు మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి భరత్ ప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రజలను ఓట్లను అభ్యర్థించడం జరిగింది. మోదీ గ్యారంటీ అంటే ప్రజలకు గ్యారెంటీగా అమలయ్యే స్కీములు అని మరోసారి నరేంద్ర మోడి గారిని ప్రధానిగా గెలిపించి దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్ళుటకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగాధర్ చారి. బాపిదేవ్, శ్రీకాంత్, శివరామకృష్ణ ,చింటూ, నవీన్, గోపాల్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణ పనులు వెంటనే కొనసాగించాలి

అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుండా రాజకీయాలు సరికాదు

పెండింగ్ రోడ్ల విస్తరణ పనులను పరిశీలించిన అఖిల ఐక్య వేదిక నాయకులు

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):

ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలి కానీ, అభివృద్ధి పనులు గాలికి వదిలేసి రాజకీయాలు చేయడం సరికాదని అఖిల పక్ష ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆరోపించారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో చల్మారెడ్డి హాస్పిటల్ నుండి పాత యూకో బ్యాంక్ టర్నింగ్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలతో కలిసి అఖిల పక్ష ఐక్య వేదిక నాయకులు పెండింగ్ రోడ్ల విస్తరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా గత ఎనిమిది నెలలుగా ఆగిపోయిన రోడ్ల విస్తరణ పనులపై



స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు.పెండింగ్ రోడ్ల విస్తరణ పనుల వల్ల వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, వెంటనే వారం రోజులలో రోడ్డు వెడల్పు పనులు మరియు బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ,ఎస్సీ మానిటరింగ్ సభ్యులు నాగరాజు, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్బాషా, మన రాష్ట్ర దళిత సంఘం నాయకులు గంధం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి మున్సిపాలిటీలో జరిగినహౌ అవినీతి,అక్రమాలపై లోకాయుక్త కు ఫిర్యాదు

వనపర్తి సామాజిక కార్యకర్త.సంతోష్ కుమార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):

వనపర్తి మున్సిపాలిటీ లో గతంలో జరిగిన అవినీతి అక్రమాల పై తెలంగాణ లోకాయుక్త,హౌమున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్,అదనపు కలెక్టర్



(లోకల్ బాడిస్)కుహౌ ఫిర్యాదు చేశానని సోమవారం వనపర్తి జిల్లా సామాజిక కార్యకర్త సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.వనపర్తిహౌమున్సిపాలిటీలో జరిగిన అవినీతి, ఆక్రమాలపై పలు దీనపత్రికల్లో ప్రచురితమైందని ఆయన తెలిపారు.వనపర్తి మున్సిపాలిటీలోనిహౌ కొంత మంది ప్రజాప్రతినిధులు,అధికారులు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి గత రెండు సంవత్సరాల కిందటహౌ22 మందిహౌనుండిహౌఒక్కొక్కరితో రూ: లక్షలుహౌ తీసుకుని హరితహారం భాగంలో ఉద్యోగాల లో చేర్చుకొన్నారు.హౌ వారి సేవలను ఉ పయోగించుకొని ఇప్పుడు గడువు ముగిసిందని చెప్పిహౌరికి జీతభత్యాలు చెల్లించకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన చెప్పారు.ఈ అవినీతికి కారణమైన అధికారులను,ప్రజా ప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకోని బాధిత 22 మంది కార్మికులకు న్యాయం చేయాలని లోకాయుక్తకు,ఉన్నతాధికారులకు పిర్యాదులు చేశానని ఆయన తెలిపారు.మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవినీతి,అక్రమాలకు కారణమైన వారిని చట్టం ముందు నిలబెడతం అని ఆయన విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

## రవీంద్ర భారతిలో వనపర్తి కవులకు ఘన సన్మానం

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్15 (ప్రజా జ్యోతి):

తెలంగాణ పద్య సారస్వత పీఠం ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన పద్య కవి సమ్మేళనంలో పాల్గొన్న వనపర్తి కవులకు నిర్వహకులు ఘన సన్మానం చేసారు. పద్యానికి పూర్వ వైభవం తేవాలనే ఉద్దేశంతో ఏర్పాటయిన తెలంగాణ పద్య సారస్వత పీఠం రాష్ట్ర అధ్యక్షులు



అవుసల భాను ప్రకాశ్ ఆధ్వర్యంలో కేవలం పద్యకవులతో శతకవి సమ్మేళనం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పీఠం ఆహ్వానం మేరకు వనపర్తి పట్టణానికి చెందిన పద్య కవులు బ న ో వ జు సుధాకరాచారి, నాయకంటి నరసింహ శర్మ, ఆకుల శివ రాజలింగం,చందాపురం బుచ్చయ్య, వీరాచారి,సువర్ణాదేవి, మల్లేశ్వర్,లక్ష్మయ్యలు ఉగాది-శ్రీరామ నవమి అంశాలపై పద్యాలను ఆలపించి పలువరి చేత ప్రశంసలందుకున్నారు.ఈ కార్యక్రమంలో "రామాయణ భానువు" పుస్తకావిష్కరణ అనంతరం ప్రముఖ సాహితీ వేత్త ఆచార్యా కసిరెడ్డి వెంకటరెడ్డి, సినీ నటులు సి.వి.ఎల్ నరసింహారావు,పద్య సారస్వత పీఠం అధ్యక్షులు,అవధాని అవుసల భాను ప్రకాశ్, ఐ.ఎ.ఎస్ అకాడమీ చైర్మన్ ఆకెళ్ల రాఘవేంద్ర,మరుమాముల దత్తాత్రేయ శర్మ గారల చేతుల మీదుగా సన్మానం పొందారు.

## ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం

ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్

మహబూబాబాద్ జిల్లా
ప్రతినిధి ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి ):
మహబూబాబాద్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయం లో ఓబీసీ జిల్లా కార్యవర్గం సమావేశం జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ శ్రీ ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్



ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీసీలు అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థి శ్రీ సీతారాం నాయక్ ని గెలిపించాలని ప్రధాని గా మోడీ ముచ్చటగా మూడవసారి చేయాలని మోడీ తోనే అభివృద్ధి సాధ్యమని మోడీ దేశ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరంగా విశేష కృషి చేస్తున్నారని అన్నారు ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరికిపండ్ల అశోక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధసిరి మధు జిల్లా ఉపాధ్యక్షులు సంపంగి జంపయ్య కోటగిరి అశోక్, పూజారి రవి మహబూబాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గణేష్ మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు మనుకొండ యాకన్న డోర్నకల్ టౌన్ అధ్యక్షులు రేడ్డమైన భద్రం ఇనుగుర్తి మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి పూర్ణాచారి మరియు జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పార్లమెంటరీ గంగారం మండలఎన్నికల ఇంచార్జ్ సుంకర బోయిన మొగిలి యాదవ్

కొత్తగూడ ఏప్రిల్15(ప్రజాజ్యోతి):
గంగారాం మండలం ఎన్నికల ఇంచార్జి గా సుంకర బోయిన మొగిలి యాదవ్ ని కాంగ్రెస్ పార్టీ ఎన్నుకోవడం జరిగిందని మంత్రి సీతక్క ప్రకటించారు మొగిలి యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్కకి కాంగ్రెస్ పార్టీ మహబూబాద్



పార్లమెంటు అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ కి మహబూబాబాద్ పార్లమెంటరీ ఎన్నికల ఇన్చార్జి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సూర్య భాయ్ కి ధన్యవాదాలు తెలిపారు మహబాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ ను అత్యంత భారీ మెజార్టీతో గెలుపొందుట కు కృషి చేస్తాను. గంగారం మండలంలో పార్లమెంటరీ ఎన్నికలలో ( హస్తం) గుర్తు చేతి గుర్తుకి ప్రతి ఒక్కరూ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీనీ సాధించుటలో ప్రతి ఒక్కరం పాలుపంచుకొని ఈ విజయాన్ని సాధించి తెలంగాణ తల్లి అమ్మ సోనీ అమ్మకు కానుకగా ఇవ్వాలని ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నాను నా వంతుగా నేను గంగారం మండలంలో అత్యంత మెజారిటీతో బలరాం నాయక్ గారి చేతి గుర్తుకు ఓట్లు వేపించి భారీగా మెజారిటీ గెలిపిస్తాం అని కాంగ్రెస్ పార్టీ గంగారాం మండలం తరుపున అయన తెలిపారు.

## అప్రమత్తతోనే ప్రమాదాల నివారణ

– అగ్నిమాపక డీవోపీ సంతోష్

మరిపెడ, ఏప్రిల్15 (ప్రజా జ్యోతి ):
అప్రమత్తతోనే అగ్నిప్రమాదాల నివారణ సాధ్యమని, ప్రజలు వేసవిలో ఎండ



తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మరింత అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి డీఓపీ సంతోష్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు ప్రతి రోజు అగ్నిప్రమాదాలు, వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తామన్నారు. అందులో భాగాంగా సోమవారం మరిపెడ మునిసిపల్ కేంద్రంలో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎంలు టీ రాజు, డీ. లక్ష్మిరాం తదితరులున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడలో అంబేద్కర్ జయంతి వేడుక

– సామాజిక అసమానతలను ప్రశ్నిస్తూ, పోరాడిన యోధుడు అంబేద్కర్

– డాక్టర్ అప్పికొండ కవిత,

మరిపెడ,ఏప్రిల్15(ప్రజా జ్యోతి)
స్థానిక మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రతిమకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పికొండ కవిత అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలార్పణ చేసి ప్రసంగించారు. సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని, ఆయన ఆనాడు కులాలు, మతాలు, ప్రాంతాలు ఇలా ఎన్నో అసమానతలు ఉండడం చూసి, ప్రశ్నించే గొంతుకై తన పోరాటపటిమను కనపరిచారని,అనేక భాషలు మాట్లాడగలిగి, అనేక విభాగాల్లో డిగ్రీలు పొందిన మేధావి అని, దేశానికి,దేశ సమగ్రతకు, దేశ అభ్యున్నతికి, ఉపయోగపడే అనేక ఆలోచనలు అందించారని, సమానత్వాన్ని నెలకొల్పడానికి ఏమి కావాలనేది స్పష్టంగా తెలిసిన వ్యక్తి అని,తన మేధస్సు నుండి రాజ్యాంగ రూపకల్పనకు చేసిన కృషి సాటిలేనిదని, ఆయన అందించినటువంటి ఫలాలను ఇప్పుడు మనం అనుభవిస్తున్నామని, వాటిని ఆచరణలో పెట్టగలిగితే మనం ఆయనకు సమర్పించే నిజమైన నివాళి అవుతుందని తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఉపన్యాసక సి బ్బంది, ఉపన్యాసకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ‘ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్

– నా గెలుపుతోనే ఈ ప్రాంత అభివృద్ధి – నేను చేసిన అభివృద్ధి ప్రస్తుత ఎంపీ చేయలేదు

– కాంగ్రెస్ ఓటేస్తే అభివృద్ధికి నిరోధకమే: బీజేపీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారం నాయక్

మరిపెడ,ఏప్రిల్15 (ప్రజా జ్యోతి):
దేశంలో మూడోసారి బీజేపీ జెండా ఎగరటం ఖాయమని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ‘ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్’ మూడో సారి కూడా మోదీయే దేశానికి ప్రధాని అవుతారని బీజేపీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారం నాయక్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మరిపెడ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు తనను గెలిపిస్తే చేయబోయే అభివృద్ధి పనులను గురించి మీడియా ముఖంగా వివరించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం కలేనని, మరోమారు బీజేపీ గెలిచి తీరుతుందన్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే అభివృద్ధికి అడ్డుపడినట్లే అని మోదీ తోనే దేశం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రస్తుత ఎంపీ కూడా ఈ ప్రాంతానికి పదవీ కాలంలో ఏదీ చేయలేదని తాను ఎంపీగా ఉన్న కాలంలోనే అన్ని అభివృద్ధి పనుల చేశానని, ఇప్పటికి అవే పనులు తప్ప గత ఐదేళ్లుగా మరో అభివృద్ధి పని ఎంపీ తరపున జరగలేదని దుయ్యబట్టారు.అంతే కాకుండా డోర్నకల్ ప్రాంతంలో గిరిజనుల కోసం కళాశాలలు, పాఠశాలల ఏర్పాటుకు కృషి చేశానని, తన హయాంలోనే బాలికల వసతి గృహాలకు అన్ని రకాల వసతులు, బాలికల విద్యకు పెద్ద పీట వేస్తు బాలక వసతి గృహాలు నెలకొల్పటం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మానుకోట నుంచి కమలం పువ్వుకు ఓటేసి గెలిపిస్తే మోదీ నుంచి ప్రత్యేక నిధులు తెప్పించి అయినా అన్ని విధాల ఈ ప్రాంతం అభివృద్ధి చేస్తానని, మండలంలో జూనియర్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తనకు ఓటేసి గెలిపిస్తే విద్యా వ్యవస్తను పటిష్టం చేసే బాధ్యత తనదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. అదే విధంగా కార్యకర్తలు ప్రధాని మోదీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వాటిని వివరించాలని, రిమోట్ ఏరియాల్లో పువ్వు గుర్తు గురించి అవగాహన



కల్పించాలన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, బీజేపీ డోర్నకల్ బాధ్యులు భూక్య సంగీత, భూక్య కాంతమ్మ, మండల అధ్యక్షుడు కత్రోతు గంగాచారి, టౌన్ అధ్యక్షుడు లింగయ్య, హెస్సేన్ నాయక్, సుధాకర్ నాయక్, జగన్ నాయక్, ఈవీ రమణ, భాస్కర్, బింగి రమేష్, ఆర్ జడ్ తదితరుల పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

రేగొండ (ప్రజా జ్యోతి )ఏప్రిల్ 15:



ఈరోజు రేగొండ మండలం మండల అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి గారు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని అయినటువంటి ఆరూరి రమేష్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా బూత్ లెవెల్ లో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్ గారు పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారిని మూడోసారి ప్రధానమంత్రిగా చూడాలని ఆయన పరిపాలనలో ప్రజలు క్షేమంగా సంతోషంగా ఉంటారని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోతుకుపల్లి బుచ్చిరెడ్డి ప్రధాన కార్యదర్శి పెన్డల రాజు బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేశం విజయం నాయకులు గౌడ గాని రాకేష్ ఎర్రబాటి శివకృష్ణ గన్ రెడ్డి లింగారెడ్డి వరప్రసాద్ మండల రఘు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఇంటింటి ప్రచారం

చిట్యాల( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 15,
బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచార నిర్వహించారు కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ఇంటింటి ప్రచారంలో వివరించారు బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా మెరుపుతున్న ప్రధాని మంత్రి నరేంద్ర మోడీని గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెక్క నరసయ్య గుండ సురేష్ గజనాల రవీందర్ బీజేవైఎం మండల అధ్యక్షులు మైదాన్ శ్రీకాంత్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వల్లాల ప్రవీణ్ కుమారస్వామి శ్రీహరి చింతల రాజేందర్ శ్రావణ్ దశరథం మహేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు



## కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఈవోకు ఘనంగా సన్మానం

సంగెం, ఏప్రిల్ 15,(ప్రజా జ్యోతి)
కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి జాతరను విజయవంతం చేసిన ఈవో



శేషగిరి కి, ప్రధాన పూజారి రామాచారి కి జిల్లా కాంగ్రెస్ నాయకులు సాయిలి. ప్రభాకర్ చాడ. కొమరారెడ్డి లు జాతరను విజయవంతం చేసిన సందర్భంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది. జాతరను విజయవంతం చేసిన పోలీసు, కరెంట్ డిపార్ట్మెంట్, పంచాయతీరాజ్ అధికారులు, వైద్య సిబ్బంది, అన్ని డిపార్ట్మెంట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. గత తొమ్మిది ఏళ్ల బిఆర్ఎస్ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పరిపాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన రెండు నెలలకే పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కోటి 30 లక్షలతో భక్తులకు రోడ్లు, టాయిలెట్స్, మంచినీటి వసతులు, వివిధ పనులు ఏర్పాటు చేయడం జరిగిందని చాడ కొమరారెడ్డి, సాయిలి ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్ నాయక్, కమిటీ డైరెక్టర్లు కందికొండ రాజు, లవ్దియ రాజు, చెవుల నాయక్, వీరేందర్, మండల నరేష్, యార రాజిరెడ్డి, శ్రీనాథ్ తదితర డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎస్పి కిరణ్ ఖరే

భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)
జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ఉపయోగకరంగా ఆర్వో వాటర్ ప్లాంట్ ను జిల్లా ఎస్పీ కిరణ్ కరే సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలిసు సిబ్బంది సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, పోలీసు అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో రాణించాలని, ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, డిపిఓ ఏఓ ఫర్హానా, సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా, రిజర్వు ఇన్స్పెక్టర్లు కిరణ్, రత్నం, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా నవగ్రహా ప్రతిష్ఠ మహెూత్సవం

కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) :
మండలంలోని ఏడునూతల గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయం లో నూతన నవగ్రహ ప్రతిష్ఠ ను పంచాగ కర్త వైదిక ఆగమ శిరోమణి శ్రీ పాలకుర్తి గౌతమ్ సిద్దాంతి కొడకండ్ల వారి ప్రత్యక్ష పరవేక్షణలో గుడి పూజారి తోమాల శ్రీనివాస స్వామి అధ్వర్యంలో సోమవారం ఉదయం ప్రతిష్ఠ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామానికి చెందిన నెల్లుట్ల కరుణ సుధాకర్ రావు నిర్మాణం చేపట్టి ప్రతిష్ఠ చేపిచండం జరిగింది. ఈ మహెూత్తర కార్యక్రమాన్ని చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో ప్లాల్గొని శని పూజలు నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమం అనంతరం మద్యాహ్నం అన్నదానం నిర్వహించినట్లు కార్య నిర్వాహకుడు పాము లక్ష్మీనారాయణ తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు ఇతర గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులతో వంట పనులు చేయిస్తున్న ఉపాధ్యాయులు

- విద్యార్థుల జీవితాలతో చెలగాటంమా..
- ఉపాధ్యాయుల తీరుపై మండల ప్రజల మండిపాటు
- ప్రాథమిక పాఠశాలలలో సమన్వయం పాటించని ఉపాధ్యాయులు
- మొన్న కొమటిపల్లి,లక్ష్మి పూర్వం పాఠశాల
- నేడు ఏకంగా గురుకుల పాఠశాలలోనే విద్యార్థులకు తిప్పలు
- డిఇఓ సాబ్ జర దేకో..!

ఇనుగుర్తి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):
మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో విద్యార్థులతో వంట పనులు చేయిస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఇంటర్మీడియట్ వ్రాత






పరీక్షలు పూర్తి కాగానే వంట మనుషులను పాఠశాల నుంచి తొలగించారు.పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు,కాంట్రాక్టర్ల కుమ్మకై వంట మనుషులను తొలగించి విద్యార్థులతో పనులు చేయించుకుంటూ కాలం గడిపిస్తున్నారనే చర్చ మండలంలో జోరుగా సాగుతోంది.అంతే కాకుండా విద్యార్థులతో వంట పనులు చేయిస్తున్న విడియో సోషల్ మీడియా వేదికగా వైరల్ గా మారింది.ఉపాధ్యాయులపై ఎంతో నమ్మకంతో మా పిల్లలు ఎంతో చక్కగా చదువుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల భావిస్తున్నారు.కాని విద్యార్థులతో పనులు చేయించడం ఎంత వరకు సమంజసం అని బస్టాండ్ వేదికగా బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఇప్పటికైన ఉన్నత అధికారులు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూద్దాం.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివరణ..
విద్యార్థులచే పనులు చేయించింది వాస్తవమే.వంట మనుషులు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు స్వయంగా వచ్చి పనులు చేశారు.కొంతమంది పాఠశాలపై కావలని ఆరోపణలు చేస్తున్నారు

## రాజకీయ నేత డాన్స్ నిర్వహకం

ఎస్సై బదిలీ హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్ పై ఎస్పి కిరణ్ ఖరే ఉత్తర్వులు

భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఉదయం ఓ రాజకీయ పార్టీ నేత జడ్పిటీసీ భర్త గుడాల శ్రీనివాస్ నిర్వహం ఇద్దరి పోలీసులపై వేటు పడింది.వివరాల్లోకి వెళితే గుడాల శ్రీనివాస్ అతను పోలీస్ స్టేషన్ లో డాన్స్ చేయడం తో పోలీస్ స్టేషన్ ఇన్చార్జిగా ఉండి విధుల్లో నిర్లక్ష్యం వహించిన హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఈ ఘటనలో మహాదేవపూర్ యస్ ఎచ్ ఓ గా విధులు నిర్వహిస్తున్న కె.ప్రసాద్ ను మహాదేవపూర్ పిఎస్ నుండి వెకెన్సీ రిజర్వు కు బదిలీ చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఎస్పీ ప్రజల కోసం పనిచేయాల్సిన పోలీసులు తప్పు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం వహించొద్దని అన్నారు. ప్రజల్లో పోలీసు శాఖపై ప్రతిష్ఠ పెంచే విధంగా పనితీరు ఉండాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

## గోపాల్పూర్ చెరువులో పసికందు మృతదేహం


ఎల్కతుర్తి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) :



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాలపుర్ చెరువులో సోమవారం పసికందు మృతదేహం కలకలం రేపింది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం రోజు వయసున్న మగ శిశువు మృతదేహం చెరువు పక్కన కనిపించిందని బాధ్యులు ఎవరో కానీ ఆ దృశ్యం ప్రతి వ్యక్తిని కంటతడి పెట్టించింది. ఎక్కడైనా వదిలేసి వెళ్లిన గాని ఎవరైనా పెంచుకుంటారు అనేటువంటి అభిప్రాయం స్థానికులు వ్యక్తం చేశారు. మాటలు రాని ఆ పసికందు మృతదేహం ఎన్నో ప్రశ్నలను ప్రజానీకానికి స్పందించింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని విచారణ చేపడుతున్నట్లు అలాగే మృతదేహాన్ని ఎంజీఎం కు తరలించినట్లు ఎస్సై రాజుకుమార్ వివరాలు తెలిపారు.

## కాళీ అవుతున్న కారు పార్టీ

సంగెం, ఏప్రిల్ 15,(ప్రజా జ్యోతి)
పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ టిఆర్ఎస్ పార్టీకి తీవ్ర ప్రభావం వాటిల్లో పరిస్థితి ఏర్పడుతుంది. పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, ఎంపీపీ కందగట్ల కళావతి ఆధ్వర్యంలో



సోమవారం సంగెం మండలంలోని లోహిత షాపూర్ గ్రామాల నుండి 100 మంది కి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన లోహిత ఎంపీటీసీ అడ్డగట్ల దుర్గారావు, మాజీ సర్పంచులు సొసైటీ షాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పేరాల రాజు, కాపుల కనపర్తి సొసైటీ డైరెక్టర్ రాజు, వార్డు మెంబర్లు బొడిగ రజిత, సదయ్య, రాజయ్య, సంపత్, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఓరుగంటి రాజు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు రైడాల రాజు, మచ్చ యాదగిరి, షాపూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పేరాల దిలీప్ రావు, ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, అంజన్ రావు, మండల నాయకులు మునుకుంట్ల మోహన్, షాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు దొనికల శ్రీను, శ్రీహరి సంహారావు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తెచ్చిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి అడిషనల్ కలెక్టర్

తుంగతుర్తి ఏప్రిల్ 15 ( ప్రజాజ్యోతి)

వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని జిల్లా అడిషనల్ కలెక్టర్ లతా అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో



మాట్లాడారు. రైతులు ఎండిన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యాన్ని బయటి వ్యక్తులకు అమ్మవద్దని, రైతు తెచ్చిన ప్రతి ధాన్యం గింజ తో సహా కొంటామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేసి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. హమాలీలను, కాంటాలను పెంచుకొని టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు నిర్వాహకుల తప్పిదాలతో కృత్రిమ సమస్యలను సృష్టించొద్దని అన్నారు. ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని, ధాన్యం నాణ్యంగా ఉండే విధంగా రైతులు చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం శుభ్రపరిచే యంత్రం ( ప్యాడి క్లీనర్ )అందుబాటులో ఉండాలన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంటా సి సి గడ్డం గిరి, రైతులు ఐకెపి నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి బియ్యం అందజేత

**ఎల్లమ్మ కుటుంబానికి బియ్యం అందజేస్తున్న చింతకింది మురారి దంపతులు.**

ఆలేరు, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):

ఆలేరు పట్టణం జంగాల కాలనీకి చెందిన తూర్పాటి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం



తెలుసుకున్న పిఎసిఎస్ వైస్ చైర్ పర్సన్ చింతకింది చంద్రకళ, లయన్ డాక్టర్ చింతకింది మురహరి దంపతులు పరామర్శించారు. సోమవారం ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ సానుభూతి తెలియజేస్తూ మానవత దృక్పదంగా 50 కిలోల బియ్యాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. చింతకింది చంద్రకళ మురహరి దంపతులు బియ్యం అందజేసినందుకు ఎల్లమ్మ కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మండల దైవజనుల నూతన కమిటీ ఎన్నిక

**ఆశీనులైన నూతన కమిటీ సభ్యులు.**

ఆలేరు, మార్చి 15, (ప్రజాజ్యోతి):

ఆలేరు మండల స్థాయి సర్వ దైవజనుల సహవాస సమావేశం సోమవారం ఆలేరు మండలం గుండ్ల గూడెం



సి ఎస్ ఐ చర్చిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ దైవజనుడు డాక్టర్. ప్రొఫెసర్. ఐ ఏ డేవిడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి జీవరత్నం, ఉపాధ్యక్షుడిగా బి భూషణం, కార్యదర్శిగా కె ప్రభుదాస్, కోశాధికారిగా బి జయరాజ్, గౌరవ సలహాదారుడిగా ఒగ్గు క్రిస్టఫర్ సువార్తికుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలియజేశారు.

## నియోజకవర్గ ఓబిసి సెల్ అధ్యక్షుడు గా మెరుగు శ్రీనివాస్ అభినందించిన నాయకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 15, ( ప్రజా జ్యోతి ):

నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం ఓబిసి సెల్ విభాగం ఇన్చార్జిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన మెరుగు శ్రీనివాస్ ను నియమిస్తూ రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ నియామక పత్రం అందజేశారు. సోమవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మెరుగు శ్రీనివాసు ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెరుగు శ్రీనివాస్ మాట్లాడుతూ నల్లగొండ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతానన్నారు. రాష్ట్రంలో బి ఆర్ఎస్, కేంద్రంలో బిజెపి పని అయిపోయిందని, ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. నాయకులందరూ ఐకమత్యంతో పనిచేసి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, ఆవుల బక్క రెడ్డి, మేడ సురేందర్ రెడ్డి, నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, కుక్కల సురేష్, అజయ్, జిల్లా వెంకటేశ్వర్లు, శివ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల ల పనులు జూన్ 5 వరకూ పూర్తి చేయాలి.

- 576 పాఠశాలలో కమిటీల ఏర్పాటు.
- ధాన్యం కొనుగోళ్లు వేగం పెంచాలి.
- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.



సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లాలోని 584 అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను జూన్ 5వ తేదీ కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. సోమవారం సూర్యాపేట మండలం లోని భాషా నాయక్ తండ గ్రామంలో గల(ఎం పీ పీ ఎస్) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో గుర్తించబడిన 584 ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలని ఉద్దేశంతో వసతుల కల్పన కోసం త్రాగునీరు,విద్యుత్తు,మైనర్ బాలికల టాయిలెట్స్,సుందరీకరణ పనులు నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసిన పాఠశాలలో సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో 576 పాఠశాలలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే 555 పాఠశాలల కమిటీలు బ్యాంకు ఖాతాలను ప్రారంభించారని,అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రైమరీ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ(పి ఎ సి ఎస్)వారు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. రైతుల కొరకు వేసిన చలవ పందిళ్లను పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. తేమ శాతం యంత్రం ద్వారా రైతులకు తెచ్చిన ధాన్యాన్ని దానిలో పరిశీలించారు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు ధాన్యాన్ని మంచిగా ఆరబెట్టుకుని రావాలని సూచించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులు ఐరిష్ వల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీని నుండి మినహాయింపు కోరవాల్సిందిగా ప్రభుత్వానికి తెలుపవలసిందిగా ఈ సందర్భంగా వారు కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే వారికి కేటాయించడం మిల్లులకు రవాణా చేయాలని కలెక్టర్ ఆదేశించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ ప్రసాద్,పిఎసిఎస్ వేంకట రెడ్డి,వెంకటేష్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

నాంపల్లి,ఏప్రిల్,15(ప్రజాజ్యోతి):

మండలంలోని రేవల్లి గ్రామ నివాసి నిరుపేద కుటుంబానికి చెందిన రెవెల్లి వెంకులు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం



తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. మృతుని కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు,తుమ్మలపల్లి చంద్రారెడ్డి, బట్టు శ్రీను, తుమ్మలపల్లి లింగారెడ్డి, కోన్ రెడ్డి యాదయ్య, కోన్ రెడ్డి వెంకటయ్య, బట్టు జగన్,మేకల కొండల్,గ్రామ శాఖ బట్టు శ్రీశైలం, మేకల రాములు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.

**ధాన్యాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు.**



ఆలేరు, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలివస్తున్న ధాన్యాన్ని మార్కెట్ అధికారులు వెంటనే కొనుగోలు చేయాలని వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మార్కెట్ కేంద్రాన్ని సిపిఎం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రానికి తరలివచ్చిన రైతులను ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎటువంటి సమస్యలు వస్తున్నాయని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పటేల్ గూడ గ్రామంలో గత 15 రోజుల నుండి రైతులు పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని రైతులు తమ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్న అధికారులు స్పందించడం లేదని అన్నారు. కనీసం మార్కెట్ కు పలానా రోజు ధాన్యం తీసుకురావాలని స్పష్టంగా ఎటువంటి తేదీని ప్రకటించకపోవడం దారుణమని అన్నారు. ఆలేరు మండల వ్యాప్తంగా చెరువులు, బావులు, బోర్ల ద్వారా నాటు పెట్టిన వారి ధాన్యం సొసైటీ కేంద్రాలకు తీసుకువచ్చి 15 నుంచి 20 రోజుల నుండి రాశులు పోసి కొనుగోలు కోసం రైతాంగం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాలలో ఉన్న ఐకెపి సెంటర్లలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం కూడా ఇదే పరిస్థితి ఎదురైందని, ధాన్యం కొనుగోలు చేయక అక్కడే ఉండడంతో వర్షాలతో వరి ధాన్యం తడిసి ముద్దయి రైతుకు కష్టాలే మిగిలాయని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం రక్షించుకునేందుకు ఒక్కో రైతు పదివేల రూపాయలు ఖర్చుపెట్టి పట్టాలు కొనుగోలు చేశారని ఈసారి ఆ పరిస్థితి కాకుండా చూడాలని, కొనుగోలు సందర్భంగా ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్ గా చూపుతూ ఒక బస్తాకు రెండు మూడు కిలోలు తరుగు తీశారని ఈ విధంగా అన్ని సందర్భాలలో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, లేకపోతే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు నల్ల మాస తులసయ్య, పిక్క గణేష్, నిడిగొండ వాలి, గ్యార భాస్కర్, కొండం సుధాకర్ రెడ్డి, గ్యార ప్రశాంత్, రాజు, బండ్రు ఐలయ్య, సిద్ధమ్మ, రాజు తదితరులు ఉన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.

ఆలేరు, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):

పార్లమెంటు ఎన్నికలలో భాగంగా సిపిఎం పార్టీ తరపున భువనగిరి నుండి పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ సిపిఎం మండల కార్యదర్శి ధూపాటి వెంకటేశ ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఉద్యమాలే ఊపిరిగా జీవిస్తున్న ఎండి జహంగీర్ కు ఓటు వేసి మన సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తారని సిపిఎం



పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు, ప్రజల సమస్యలపై ఆందోళనలు, ధర్నాలు నిర్వహించి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన జహంగీర్ గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నల్లమాస తులసయ్య, తిక్క గణేష్, చౌడబోయిన యాదగిరి, పారుపల్లి సత్తయ్య, చౌడబోయిన సుధాకర్, గ్యార భాస్కర్, కొండం సుధాకర్ రెడ్డి, దండు ఐలయ్య, కరుణాకర్, మాధవి, ఎల్లమ్మ, చంద్రమ్మ తదితరులు ఉన్నారు.

## పయనీర్ హైబ్రిడ్ వరి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)

మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో కోర్టేవా అగ్రి సైన్స్ ఆధ్వర్యంలో రైతులకు పయనీర్ హైబ్రిడ్ 27 పి37 వరి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పయనీర్ కంపెనీ టిఎస్ ఎం.రవళి మాట్లాడుతూ ఎకరానికి 6 కిలోల విత్తనాలు వాడుకొని సాగులో మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చు అని పయనీర్ 27 పి 37 వాతావరణంలో పరిస్థితులను తట్టుకొని పొడవాటు గొలుసులు ప్రతి ఒక్క గింజ కూడా పాలు పోసుకొని తాలు లేకుండా ప్రకాశవంతమైన దాన్యం వస్తుంది అన్నారు. పయనీర్ వరిని ముసినది నీరు అయినా బోరుబావుల కింద ఆయన సాగు చేసుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పయనీర్ కంపెనీ ఎండి ఆర్ మహేష్ రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోచంపల్లి వరి ధాన్యాన్ని "ఏ" గ్రేడ్ గా కొనుగోలు చేయాలి

**సిపిఎం, తెలంగాణ రైతు సంఘం డిమాండ్**

**కలెక్టర్ కార్యాలయంలో మెమోరండం**

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)

మండల వ్యాప్తంగా పండించిన వరి ధాన్యాన్ని "ఏ" గ్రేడ్ గా కొనుగోలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా , రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున పోచంపల్లి మండలంలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని "ఏ" గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని సిపిఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా నర్సింహ, రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా పోచంపల్లి మండల ప్రాంతంలో మూసీ జలాలతో వరి ధాన్యము పండిస్తున్నారనే పేరుతో గత రెండు పంటల నుంచి ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయకుండా బి గ్రేడ్ కింద కొనుగోలు చేయడం ఎంత మేరకు కరెక్ట్ అని వారు అధికారులను ప్రశ్నించారు. మూసీ కాల్వల ఆధారంతో 75 శాతానికి పైగా రైతులు వ్యవసాయ మీద ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. మూసీ జల కాలుష్యంతో రైతాంగము వేలాది రూపాయల పెట్టుబడులు పెడితే సరైన పంట దిగుమతి రాక పెట్టిన పెట్టుబడులు ఎల్లక ప్రతి సంవత్సరము అప్పుల పాలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. తక్షణమే పోచంపల్లి రైతాంగ సమస్యలను



పరిష్కారం చేయకపోతే సిపిఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పోచంపల్లి మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి లింగారెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మధు, రైతు సంఘం నాయకులు, రైతులు దుబ్బాక జగన్, వాకిటి పద్మరెడ్డి , గుణంవారి మల్లారెడ్డి, పురుషోత్తమ రెడ్డి, యాదగిరి, జంగారెడ్డి, నర్సిరెడ్డి, నరసింహ, వెంకటరెడ్డి. పెంటయ్య, మాజీ సర్పంచ్ బొడిగే శంకరయ్య , సహోదన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రకాష్ రెడ్డి సత్తయ్య,బాల్ రెడ్డి ,శివకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించేందుకు కృషి చేయాలి**

**జిల్లా అదరపు కలెక్టర్ జి ఎస్ లత**

తుంగతుర్తి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల భూమిక కీలకమని,లోక్ సభఎన్నికలు నిర్వహిస్తున్న దృష్ట్యా గుర్తించిన అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ జిఎస్. లతా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తాహసిల్దార్లకు,సెక్టోరియల్ ఆఫీసర్స్ , స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, లకు నిర్వహించిన ఎన్నికల సమీక్ష సమావేశానికి హాజరై మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగుల కోసం ర్యాంపులు,మంచినీరు,టాయిలెట్లు తదితర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల మార్పునకు సంబంధించిన స్పష్టమైన నివేదిక సత్వరమే సమర్పించాలన్నారు.




అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పించేందుకు ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించి అక్కడ తీసుకోవలసిన చర్యల గురించి అధికారులను ఆదేశించారు. తాహసిల్దార్లు, సెక్టర్స్ ఆఫీసర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న వసతులను సమీక్షించాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిపేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని అన్నారు. ఎన్నికల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే అవి అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో తాహసిల్దార్ రమణారెడ్డి తో పాటు వివిధ మండలాల తాహసిల్దారులు,ఎస్ హెచ్ ఓ లు, సెక్టర్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గడ్డం ఇందుప్రియ









**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15.** కామారెడ్డి మునిసిపల్ చైర్ పర్సన్ గా గడ్డం ఇందు ప్రియ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్.డి.ఓ. రఘునాథ్ రావు అధ్యక్షతన నూతన చైర్ పర్సన్ కొరకు జరిగిన మునిసిపల్ ప్రత్యేక సమావేశంలో 14వ వార్డుకు చెందిన ఇందు ప్రియ ఏకగ్రీవంగా ఎన్నికైందని ఆర్.డి.ఓ. ప్రకటించారు. కామారెడ్డి పట్టణంలో 49 మునిసిపల్ వార్డులు, ఒక ఎక్స్-అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యే తో కలిపి మొత్తం 50 మంది సభ్యులకు గాను కోరం కు 26 మంది సభ్యులు కావలసి ఉండగా 28 మంది కౌన్సిలర్లు హాజరయ్యారని ఆయన తెలిపారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ నుండి సీల్డ్ కవర్ లో ఇందు ప్రియ పేరు రాగా 48 వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ అన్వర్ అహ్మద్, 38 వ వార్డు కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్లు లు చైర్ పర్సన్ గా ఆమె పేరును ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమెదించారు. కాగా 28 మంది కౌన్సిలర్లలో ఎవరైనా తటస్థంగా ఉన్నారా అని మరోమారు చేతులెత్తవలసినదిగా కోరగా అందరు ఇందు ప్రియ పేరును ఆమోదిస్తూ చేతులెత్తారు. అనంతరం కౌన్సిలర్లు ఏకగ్రీవంగా తీర్మానిస్తూ సంతకాలు చేశారు. ఇందు ప్రియ మునిసిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్.డి.ఓ. ప్రకటిస్తూ డిక్లరేషన్ ఇచ్చిన అనంతరం ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ సుజాత పాల్గొన్నారు.

### బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీలో

## చేరిన కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు





**పిట్లం ప్రజా జ్యోతి ఏప్రిల్ 15** జహీరాబాద్ పార్లమెంట్ కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గం పిట్లం మండలం గద్దగుండు తాండా కు చెందిన తాండా వాసులు కాంగ్రెస్,బి ఆర్ ఎస్ నుండి బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు అభినయ్ రెడ్డి జిల్లా నాయకులు అశోక్ రాజ్, రాము, బెజుగం నర్సింలు,జగదీష్, శివకుమార్, కాశీరం, శివాజీ పటేల్ , మాజీ సర్పంచ్ ల ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ లో మూకుమ్మడిగా స్వచ్ఛందంగా చేరారు. ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో మరొక మారు 400 పై ఎంపీ స్థానాలతో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని , బీసీ ఎస్సీ ఎస్టీలకు బీజేపీ ప్రభుత్వం లో గుర్తింపు ఉంటుందని గిరిజన మహిళను భారత దేశ రాష్ట్ర పతిగా గొప్ప అగ్ర స్థానంలో నిలుపడం కేవలం బీజేపీ పార్టీ తోనే సాధ్యమనిఅన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం బంజారా గిరిజనుల ఆరాధ్య దైవమైన పౌర దేవి ఆలయ అభివృద్ధికి కృషి చేసి ఆత్మ గౌరవం నిలబెట్టేల రాబోయే కాలంలో అందరికీ సమాన న్యాయం బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు.

## ఈనెల 25 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

### - కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15.** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఈ నెల 25 నుండి మే 2 వరకు నిర్వహించే పదవ తరగతి , ఇంటర్మీడియట్ పరిక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షిస్తూ ఇటీవల నిర్వహించిన పదవ తరగతి, ఇంటర్ పరీక్షల మాదిరే అందరు అధికారులు పకడ్బందీగా సమన్వయంతో పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం 9.00 గంటల నుండి 12 .00 గంటల వరకు, మధ్యాన్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్ లలో పరీక్షలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో పదవ తరగతికి సంబంధించి 923 మంది విద్యార్థులు , ఇంటర్మీడియట్ కు సంబంధించి 1,444 మంది విద్యార్థులు ఓపెన్ పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి (5) పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో రెండు కేంద్రాలు బాన్సువాడ, ఒక కేంద్రం యెల్లారెడ్డి , మరో రెండు కేంద్రాలు కామారెడ్డి లో ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు (6) పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో బాన్సువాడ లో ఒకటి, ఎలారెడ్డి లో రెండు కాగా మిగతా నాలుగు కేంద్రాలను కామారెడ్డి లో ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ సైన్స్ కు సంబంధించి ప్రాక్టికల్స్ మే 3 నుండి 10 వరకు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. పోలీస్ బందోబస్తు తో ప్రశ్నాపత్రాలను పరీక్షా కేంద్రాలకు పంపిణీ చేయాలనీ, కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలనీ, జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని అన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్.టి.సి. అధికారులు షెడ్యూల్ ప్రకారం బస్సులు నడపాలని, పరీక్ష నిర్వహణ అనంతరం సమాధానపత్రాలను సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చెపట్టాలని ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, సిట్టింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవాలని, మొబైల్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతి లేదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి రాజు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ లింగం, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం,డిపో మేనేజర్ ఇందిర, తపాలా, పొలిసు, రెవిన్యూ, ఎలెక్ట్రిసిటి, వైద్య ఆరోగ్య శాఖల నుండి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకకు బీజేపీ ప్రచారం




**రుద్రూర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని అన్నీ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రతి గడప గడపకి బీజేపీ ప్రచారం ప్రారంభించడం జరిగింది. బిజెపి పార్టీ అభ్యర్థి జహిరాబాద్ ఎంపీగా బీబీ పాటిల్ కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ బిజెపి మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, చందూరి హనుమండ్లు, ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, బీజేవైఎం మండల అధ్యక్షులు కుమ్మరి గణేష్ వినోద్ కుమార్, నాగరాజకుమారి, సతీష్ పవర్, విజయ్, శంకర్, శానం బాలు, గంగాధర్, ఈశ్వర్, సాయిప్రసాద్, అనిల్, సాయబ్రావు, రుద్రూర్ మండల బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీ చాముండేశ్వరి అమ్మవారి

## రాజగోపుర నిర్మాణానికి విరాళం అందజేత



**కామారెడ్డి జిల్లా దోమకొండ, 15 ఏప్రిల్ (ప్రజా జ్యోతి).** దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ఆలయ ఆవరణలో నిర్మిస్తున్న రాజగోపుర నిర్మాణానికి సోమవారం స్థానిక తాజా మాజీ ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్ మాధురి దంపతులు 10 116 రూ. లు, అలాగే స్థానిక కీర్తిశేషులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు 10,116 రూపాయలు విరాళం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, అమ్మవారి జ్ఞాపకాలను అందజేశారు . కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాలకుర్తి శేఖర్, ధర్మకర్తలు ఆసంశెట్టి రాజయ్య, రాజిరెడ్డి, కుంచాల శివరాం , ఆలయ ప్రధాన అర్చకులు భావి శరత్ చంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

### - కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా ఎన్నిక




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15** కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్ లు మర్యాద పూర్వకంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

### రాష్ట్ర సలహాదారు

## మహమ్మద్ షబ్బీర్ అలీకి ఆహ్వాన పత్రిక అందజేత



**కామారెడ్డి జిల్లా దోమకొండ, 15 ఏప్రిల్ (ప్రజా జ్యోతి).** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయ ఆవరణలో నిర్మిస్తున్న రాజగోపురం ప్రారంభోత్స వానికి రావాలని కోరుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. అమ్మవారి రాజగోపుర ప్రారంభోత్సవాన్ని తప్పకుండా హాజరవుతానని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు హామీ ఇచ్చాడని ఆలయ కమిటీ చైర్మన్ పాలకుర్తి శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, బిక్నూర్ ఎంపీపీ జాంగరి గాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి, డి సి సి జనరల్ సెక్రెట్రీ తాటిపల్లి శ్రీకాంత్, నాయకులు కదిరే గోపాల్ రెడ్డి, పందిరి మధుసూదన్ రెడ్డి, చిట్యాల రాజిరెడ్డి, ఎంపీటీసీ నిమ్మశంకర్, ఆలయ ప్రధాన అర్చకులు భావి శరత్ చంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

### దోమకొండలో ప్రారంభమైన

## డివిజన్ క్రికెట్ టోర్నమెంట్



**కామారెడ్డి జిల్లా దోమకొండ, 15 ఏప్రిల్ ( ప్రజా జ్యోతి).** దోమకొండ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో సోమవారం వేసవికాలం డివిజన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమైనట్లు అంచనూర్ మాజీ ఎంపీటీసీ బురాని స్వామి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాల క్రికెట్ పోటీల్లో ఈరోజు తలమండ్ల, బిబిపేట్ మండలాలకు చెందిన క్రీడా జట్లు పాల్గొన్నాయి, ఈ రోజు తలమడ్ల జట్టు గెలుపొందినట్లు వెల్లడించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ వారం రోజులకు పైగా కొనసాగుతుందని తెలిపారు.

### హనుమాన్ జయంతి

## శోభాయాత్రను విజయవంతం చేయండి

### - వీరహనుమాన్ శోభాయాత్ర గోడప్రతుల ఆవిష్కరణ



**ఎల్లారెడ్డి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** ఈనెల 23న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని, ఎల్లారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న వీరహనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని విహెచ్పి, భజరంగ్ దళ్ సభ్యులు కోరారు. సోమవారం స్థానిక శ్రీ శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయం వద్ద హనుమాన్ జయంతి శోభాయాత్ర కార్యక్రమాల వివరాలతో కూడిన గొడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విహెచ్పి మండల అధ్యక్షులు నవీన్ చారి, భజరంగ్ దళ్ జిల్లా సహా సంయోజక్ వినోద్ లు మాట్లాడుతూ, హనుమాన్ జయంతి 23 న మంగళవారం సాయంత్రం 4.00 గంటలకు పప్పు హనుమాన్ మందిరం (సాతెల్లి బేస్ ) నుంచి శోభా యాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. యువకులు హనుమాన్ భక్తులు ఈ శోభాయాత్ర లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదే రోజు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. ఈ గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో భజరంగ్ దళ్ జిల్లా సహా సంయోజక్ వినోద్, ఎల్లారెడ్డి మండల వి హెచ్ పి అధ్యక్షులు నవీన్, పట్టెం కిషన్ , బజరంగ్ దళ్ సంయోజక్ తులసి దాస్, భరత్, లోహిత్, రాహుల్, రాజు, బాలు, వంశీ, విద్యాసాగర్, ప్రశాంత్ గౌడ్, కుశల కంతి మహేష్, సాయిప్రసాద్, బాల్ రాజు , నరేష్ , గణేష్ ,అనిల్ నాయక్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

### మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లార గ్రామంలో విజయోత్సవ సభ కార్యక్రమంలో

## పాల్గొన్న జుక్కల్ శాసనసభ్యుడు తోట లక్ష్మీ కాంతారావు







**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 15** మద్నూర్ ఏ ఎం సి మాజీ చైర్మన్ నక్కవర్ లక్ష్మణ్ మాజీ ఎమ్మెల్యే తుమ్మెవార్ నాగనాథ్ వారి యొక్క సతీమణి తుమ్మెవార్ సులోచన మరణించడం జరిగింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు..అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు...ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త చేరికల పట్ల కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఉంటుందని అన్నారు..ప్రభుత్వం శాంక్షన్ చేసిన మొదటి విడుత ఇందిరమ్మ ఇళు (డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ) పార్టీలకు అతీతంగా అర్హులైన పేదవారికి ఇస్తామన్నారు. మొదటి విడుతలో వచ్చిన వాటిని ఇళ్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు..విడుతలవారీగా వచ్చే ఇళ్లను అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని.. మొదటి విడుతలో రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు..కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ వంతు బాధ్యతగా అర్హులైన పేదలను గుర్తించి వారికి ఇళ్లు వచ్చేలా కృషి చేయాలనీ చెప్పారు..రెండు సార్లు ఎంపీగా పనిచేసిన బి.బి పాటిల్ నియోజకవర్గానికి చేసిందేమి లేదని అన్నారు..బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదని ఆ పార్టీలో ఉంటే ఓడిపోతానని గ్రహించి బీజేపీలో చేరాడని అన్నారు..అందుకే ప్రజలు అలోచించి అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని.. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు..అనంతరం గ్రామంలో నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

### విజ్ఞాన్ వికలాంగుల సేవా

## సమితి జిల్లా అధ్యక్షుడుగా గాడి నర్సింలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15.** వికలాంగుల సేవా సమితి కామారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా గాడి నరసింహులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చిప్పదుర్గ ప్రసాద్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో విజ్ఞాన్ కేంద్ర సేవా సమితి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన జిల్లా అధ్యక్షుని ఎన్నుకున్నట్లు విజ్ఞాన్ వికలాంగుల సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్పదుర్గ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అధ్యక్షునిగా కొనసాగిన బాల్ రడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయన స్థానంలో గాడి నరసింహులను అధ్యక్షునిగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సబ్ కమిటీ చైర్మన్ పంగ ఈశ్వర్, సీనియర్ నాయకుడు రంగ్యానాయక్, బంటు స్వామి, కొండల్ రెడ్డి,బంజ రాజు తదితరులు పాల్గొన్నారు.

### మర్యాద పూర్వకంగా ప్రభుత్వ

## సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ని కలిసిన ఇందుప్రియ




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15.** కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ, కౌన్సిలర్ లు సోమవారం మర్యాద పూర్వకంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి పూలదండ వేసి శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూమున్సిపాలిటీలో 50 మంది ఓటింగ్ కు 29 ఓట్లు వచ్చాయనీ,సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో చైర్మన్ గా గడ్డం ఇందుప్రియ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా త్వరలోనే ఉరుదొండ వనిత ఎంపిక అవుతారనీ ఆయన పేర్కొన్నారు. నాలుగేళ్ళ 3 నెలల అవినీతి పాలనకు చరమగీతం పాడి నీతి నిజాయి తీవంతమైన పాలనందిస్తామన్నారు. మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెడతాం అని పేర్కొన్నారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డితో కామారెడ్డి మున్సిపాలిటీ కౌన్సిలర్లతో కలిసి సమావేశమై కామారెడ్డి లో గల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడానికి ఆయన సహకారాన్ని కోరడం జరుగుతుందన్నారు. రాబోయే 8 నెలల్లో బెస్ట్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుద తుందన్నారు. మున్సిపాలిటీలో ప్రజలకు సరిపడా నీళ్లు రావడం లేదనీఎన్నికల తర్వాత సీఎం సమక్షంలో మిషన్ భగీరథ అధికారులతో సమావేశం నిర్వహించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం అని, ఇందిరాగాంధీ స్టేడియంలో 24 గంటల లైటింగ్ సౌకర్యం కల్పించి జాతీయ స్థాయి స్టేడియంకు కావాల్సిన వసతులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణంలో తాను చదువుకున్న ప్రభుత్వ బాలుర పాఠశాల కూలిపోయే స్థితిలో ఉందనీ తన సొంత నిధులు 2-3 కోట్లు, ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు తీసుకువచ్చి అధునాతన వసతులతో నూతన పాఠశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.కామారెడ్డిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి, నూతన రైల్వే బ్రిడ్జిను ఏర్పాటుకు శ్రీకారనికి రైల్వే అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్తాం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 10 వేల కోట్ల మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుతో కెసిఆర్ సీఎం రేవంత్ చేతిలో పెట్టాడన్నారు. కాంగ్రెస్ పార్టీరాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇప్పటికే 5 గ్యారెంటీలు పూర్తి చేసాం అని,90 రోజుల్లో 31 వేల ఉద్యోగాలిచ్చి చరిత్రలో నిలిచాం అన్నారు.ఎన్నికల కోడ్ తర్వాత మరొక 50 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తు,ఏడాదిలో లక్ష ఉద్యోగాలు ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ టార్గెట్ అన్నారు.బీఆర్ఎస్ నాయకులు సిగ్గు, శరం లేకుండా మాట్లాడుతున్నారు.ఆకాశంపై ఉమ్మితే మనపైనే పడుతుందని వారు మర్చిపోతున్నారు. 10 సంవత్సరాల్లో బిబిపాటిల్ కేంద్రం నుంచి గాని, రాష్ట్రం నుంచి గాని నయ పైసా పని చేయలేదన్నారు.పార్లమెంట్ పరిధిలో ఒక్క మండలం పేరు కూడా ఆయనకు తెలుసా అని ఎద్దేవా చేశారు. పార్లమెంటులో ఇక్కడి సమస్యలపై ఒక్కసారి కూడా మాట్లాడ లేదన్నారు. కనీసం రైల్వే బ్రిడ్జి కూడా మంజూరు చేయించలేకపోయిన ఎంపి అన్నారు.ఇప్పటిదాకా రాష్ట్రంలో కేసీఆర్, కేటీఆర్ కుటుంబ పాలన జరిగిందనీ, ప్రస్తుతం ప్రజా పాలన నడుస్తోందన్నారు. ఎన్నికలకు సంవత్సరం ముందే పిసిసి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ పై చెప్పిన మాటలు నేడు నిజమని తేలాయన్నారు. కేంద్రం అనుమతి లేకుండా ట్యాపింగ్ చేసి నాయకులు, భార్యాభర్తల మాటలు విన్నారు.నాకున్న సమాచారం ప్రకారం త్వరలో కేసీఆర్ కుటుంబం జైలుకు పోయే అవకాశం ఉందని,మోడీ ఝూటా మాటలు, ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పారు.రాహుల్ గాంధీ ప్రధాని అయితే రాష్ట్రానికి మేలు మేలుకు జరుగుతుందని పేర్కొన్నారు.దేశంలో ఇండియా కూటమిని గెలిపించుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస శ్రీనివాసరావు, కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, అన్వర్, ఉరుదొండ వనిత, అనుష, అధ్యక్షుడు పండ్ల రాజు, ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, దేవి పేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్,జనగామ తాజ మాజీ సర్పంచ్ పాత రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ దేశానికి శ్రీరామరక్ష

అల్లాదుర్గం ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. బిజెపి పార్టీ తోనే దేశానికి శ్రీరామరక్ష అని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి, నాయకులు కాలరాములు. అన్నారు. సోమవారం అల్లాదుర్గంలో పదో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, పేద ప్రజల సంక్షేమం కోసం మోడీ నిరంతరం కృషి చేస్తున్నాడని మళ్లీ మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని వారు గుర్తు చేశారు ప్రజల కోరికైనా. రామ మందిర నిర్మాణం, 370 రద్దు చేసిన మోడీ తోనే దేశ అభివృద్ధిని ప్రజలు బిజెపి పార్టీని గెలిపించి ఆదరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయిల్ గౌడ్, నాయకులు గోపాల్, రవి , మిద్దె బేతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ఎంపీగా బండి సంజయ్ ను గెలిపించుకుందాం..

కోహెడ, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)

మరోసారి ఎంపీగా బండి సంజయ్నే గెలిపించుకుందామని బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం మండల ప్రజలకు పిలుపునిచ్చారు.కోహెడ మండల కేంద్రంలో కురుమ వాడ నుండి మసీదు వరకు ఇంటింటికి






తిరుగుతూ మోడీ గ్యారెంటీలు ప్రజలకు తెలియజేస్తున్నారు. బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ..అభివృద్ధి మాంత్రికుడు దేశ రక్షకుడు నరేంద్ర మోదీ ని నిత్యం ప్రజాసమస్యలపై ఉద్యమించే పోరాట యోధుడు హిందు సామ్రాట్ బండి సంజయన్నని మరోసారి పార్టీలకు అతీతంగా దీవించి ఆశీర్వదించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వేంకటేశంతో పాటుగా, మండల ఇంఛార్జి ఏనుగుల సందీప్, వివిధ బాధ్యతల్లో ఉన్న బిజెపి శ్రేణులు గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్, కొండబత్తిని సతీష్, రామంచ రామ చంద్రరెడ్డి, పెర్యాల సాగర్ రావు, ముంజ సాగర్, మాటేటి వేణు, ఉత్తునూరు శ్రీకాంత్,బండ సుమన్, సింగిరెడ్డి పవన్ రెడ్డి, జాలిగం అనిల్, గోగికారి సతీష్ తదితరులు ఉన్నారు.

## దేశ రక్షణకై భాజపాకి మద్దతు తెలిపాలి

తొగుట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ):

నూట నలభై కోట్ల భారతావని క్షేమంగా ఉండాలి అంటే సెంట్రల్ లో నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం



ఏర్పడాలని రిటైర్డ్ ఆర్మీ నీల చంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు దుబ్బాక అసెంబ్లీ పరిధిలో ఉన్న తోగుట మండలంలో పరిధిలో ఉన్న ఎల్లారెడ్డిపేట,తుక్కాపూర్, తొగుట గ్రామాలలో ఉన్న వివిధ ఆర్మీ కుటుంబాలను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం పాటు కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి మాధవినేని రఘునందన్ రావు ని భారీ మెజార్టీతో గెలిపించుటకై తమ మద్దతు తెలపాలని కోరారు.దానికై మెదక్ పార్లమెంట్ స్థానంలో ఉన్న అన్ని ఆర్మీ జవాన్లుగా పనిచేస్తున్న కుటుంబాలను కలుస్తూ మోదీ నాయకత్వాన్ని బలపరచుటకై మాధవనేని రఘునందన్ రావు ని గెలిపించాలని కోరారు. సైనికుల త్యాగాలతో దేశం ఎంత సురక్షితంగా ఉంటుందో, అలాగే సైనికుల సురక్షిత మోడీ చొరవే అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనుక ఏర్పడితే మళ్లీ బాంబు మోతలతో, కుంభకోణాలతో అంతర్జాతీయంగా భారత్ అబసుపాలు అవుతుందని నీల చంద్రం అన్నారు. డబ్బు సంచులతో ఎలాగైనా ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలను దోసుకోవాలనే సంకల్పంతో బిఆర్ఎస్ అభ్యర్థిగా వస్తున్న వెంకట్రాంరెడ్డిని చిత్తుగా ఓడించాలని ఆర్మీ కుటుంబాల ద్వారా ప్రజలకి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ లలో ఒకరు కులం పేరుతో,మరొకరు ధన బలంతో గెలవాలని చూస్తున్నారని, వారి ఎత్తులను చిత్తు చేయాలని ప్రజాస్వామిక వాదులకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలో ఉన్న ఆర్మీ కుటుంబాలను కలిసి రఘునందన్ రావు ని గెలిపియాలని విజ్ఞప్తి చేసిన వారిలో తోట మండల బిజెపి అధ్యక్షులు చిక్కుడు చంద్రం, ఎల్లారెడ్డిపేట బూత్ అధ్యక్షులు చంద్రారెడ్డి, తుక్కాపురం బూత్ అధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు నరేష్ అన్న బోయిన సాయి గౌడ్ పాల్గొన్నారు

## కనుల పండుగగా శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

అల్లాదుర్గం ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం ..మండల పరిధిలోని రాంపూర్ లో వెలిసిన. భక్తుల కొంగు బంగారం, కోరిన కోరికలు తీర్చే శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. పెద్దమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవం మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు. సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ, శిఖర, ప్రాణ ప్రతిష్ట, మహా పూర్ణహోతి తదితర కార్యక్రమాలు వేద పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. రాంపూర్ గ్రామ ప్రజలే



కాకుండా చుట్టుపక్కల గ్రామాల, వివిధ మండలాల ప్రజలు, భక్తులు, వందల సంఖ్యలో తరలివచ్చి మహోత్సవ వేడుకలు తిలకించారు, అమ్మవారిని వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, సుందరంగా అలంకరించారు, వేడుకలు తినిపించేందుకు వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎంపీ

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా జహీరాబాద్ కాంగ్రెస్



ఎంపీ అభ్యర్థి సురేష్ షటక్కర్ హాజరై అమ్మవారిని దర్శించుకొని విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి గడి పెద్దాపూర్ ఎంపిటిసి విట్టల్ రెడ్డి, నాయకులు లక్ష్మయ్య, రఘురాం రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్, అభిలాష్ రెడ్డి పిఎసిఎస్, డైరెక్టర్ రఘు తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్లో ప్రశ్నించే గొంతు రఘునందన్ రావును గెలిపించుకోవాలి

- కాంగ్రెస్ బిఆర్ఎస్ దొంగ నాటకాలు
- ఉమ్మడి జిల్లాలో రఘునందన్ రావు కు పెరుగుతున్న ప్రజా ఆదరణ.

ఎవరెన్ని కుట్రలు పన్నినా రఘునందన్ రావు గెలుపు ఖాయం

రాయపోల్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రజల సమస్యల గొంతు వినిపించి ప్రశ్నించే నాయకుడు దుబ్బాక మాజీ ఎమ్మెల్యే బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని రాయపోల్ మండల బిజెపి అధ్యక్షులు రాజా గౌని రాజా గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బిజెపి అభ్యర్థులకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని. అయినప్పటికీ తెలంగాణలో అత్యధిక స్థానాల్లో బిజెపి గెలుపొందడం ఖాయమని. సర్వేలు చెబుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న రఘునందన్ రావు గత ఉప ఎన్నికల్లో కెసిఆర్ రాజ్యాన్ని శాసించి యావత్ తెలంగాణ నాయకులను దుబ్బాకలో మోహరించినప్పటికీ. చివరకు గెలుపొందడం రాష్ట్రంలోనే చరిత్రత్మకమన్నారు. రఘునందన్ గెలుపొందిన తర్వాత సీఎం కేసీఆర్ పతనం



ప్రారంభమైందని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికలు తామే గెలుస్తామని విర్రవీగిన టిఆర్ఎస్ పార్టీ ప్రజల చేతుల్లో చిత్తుగా ఊడిపోయింది అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమ్మలు కాలేదని. బి ఆర్ ఎస్ పార్టీ సెంటిమెంట్తో ప్రజల్లోకి వస్తుందని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడోసారి యాక్ట్రిక్ ప్రధాని కావడం ఖాయం అన్నారు. తెలంగాణలో యువత ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన గుర్తు చేశారు. తన ప్రత్యర్థులు డబ్బు సంచులు తీసుకొని గ్రామాల్లోకి వస్తున్నారని. యువత వారి మాటలు నమ్మి మోసపోవద్దని. కేంద్రంలో వచ్చేది మనమేనని. ఇక్కడ తాను గెలిస్తే అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ గెలుపు కోసం గ్రామాల్లో భూస్థాయి అధ్యక్షుడు నుంచి శక్తి ఇన్చార్జులు. యువకులు ప్రతి ఒక్కరు నరేంద్ర మోడీ చేపట్టిన పథకాలను చూసి ఓటు వేసి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

## జాతరకు వేళాయె

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం

- ఇందుప్రియల్ లో ఆధ్యాత్మిక శోభ
- 17 న స్వామి వారి కళ్యాణ మహోత్సవం
- 21న స్వామివారి రథోత్సవం
- బ్రహ్మోత్సవాలకు తరలిరానున్న భక్తజనం-
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు..

రాయపోల్: ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)

భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది. శ్రీరామ నవమి సందర్భంగా ఇందుప్రియల్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బ్రహ్మోత్సవాల్లో వివిధ మండలాల నుండి అత్యధికంగా భక్తులు వస్తుండడంతో ఇందుప్రియల్ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది ఇందులో భాగంగా నిత్య పూజలతో పాటు ఈనెల 17 ఉదయం 11 గంటలకు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోత్సవలు. భక్తుల జయ జయ ధ్వనుల మధ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఉంటుందని ఆలయకమిటి నిర్వాహకులు తెలిపారు ఏప్రిల్ 21న బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి రథోత్సవ కార్యక్రమం గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈనెల 17 నుంచి ఏప్రిల్ 22 వరకు జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు హాజరై భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని దేవాలయం ముందు చలువ పందిళ్లు. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు తెలిపారు.







ఇందుప్రియల్ తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారి కల్యాణం రథోత్సవం తిలకించి విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

### - భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేశాం: ఆలయ ధర్మకర్త

-మండలి చైర్మన్ అన్నా రెడ్డి గారి సుభాష్ రెడ్డి ఏర్పాట్లు చేశామన్నారు ఇందుప్రియ గ్రామంలో ఈనెల 17 నుంచి 22 వరకు నిర్వహించే సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరై భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాగునీటి సౌకర్యం. చలువ పందిళ్లు. తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశామని బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం భక్తుల జయ జయ దానుల మధ్య శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ ధర్మకర్త సుభాష్ రెడ్డి అన్నారు.



## కె .వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్వింటల్ బియ్యం అందజేత

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కల్వకుంట్ల వంశీధర్ రావు క్యాంపు కార్యాలయంలో కల్వకుంట్ల వంశీదర్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణంలోని (కెసిఆర్ నగర్) గుండ్ల చెరువు డబల్ బెడ్ రూమ్ బ్లాక్ నెంబర్ 76 లోని నిరుపేద కుటుంబానికి చెందిన కుంటయ్యబి భాగ్యవ్వ



దంపతుల కూతురు లలిత వివాహానికి 100వంద కేజీల బియ్యం అందజేశారు. కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు. ఈ సందర్భంగా కుల మతాలకు అతీతంగా పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న కల్వకుంట్ల వంశీధరావుకి ధన్యవాదాలు తెలిపారు కుంటయ్యబి భాగ్యవ్వ.ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు వై.సురేందర్ గౌడ్, ఎజాస్ పటేల్, రాజు,వెంకట్, చిరు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

జగదేవపూర్, ఏప్రిల్15(ప్రజాజ్యోతి):

జగదేవపూర్ మండల ఓబిసి మోర్చా నూతన అధ్యక్షుడు భీమరి. గణేష్ ముదిరాజ్ కమిటీ ప్రకటించడం జరిగింది. బీజేపీ జగదేవపూర్ మండల అధ్యక్షులు దాసరి అయిలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఓబీసీ నూతన కమిటీ ప్రకటించిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల.



రాములు , మాజీ మండల అధ్యక్షులు కోదండం. శ్రీనివాస్ రెడ్డి , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం. శ్రీధర్ ,మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మేడ. అజిత్ కుమార్ రెడ్డి గారు , కందుల. బాలరాజు గారు, మండల బీజేపీ ఉపాధ్యక్షులు కొమురోజు. హరికృష్ణ తీగుళ్ల. యాదగిరి, మండల బీజేపీ కార్యదర్శి బత్తుల. వెంకటేష్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు రాజు కుమార్, సీనియర్ నాయకులు సుంకు. కుమార్ , కస్తూరి దేవేందర్ రెడ్డి ,గుర్రాల. అర్జున్ పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను ఉక్కుపాదంతో అణిచివేస్తాం

**గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :

రాష్ట్ర యాంటీ నార్కటిక్స్ బ్యూరో రూపొందించిన వాల్పోస్టర్ ను ఆవిష్కరించారు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు నిరోధించేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మారకద్రవ్యాలను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం చాలా కీలకమన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (%టూచీూదీ%) టీఎస్ నాబ్ తీవ్రంగా శ్రమిస్తుందన్నారు. గంజాయి కల్తీకల్లును నిర్మూలిద్దాం



మన సమాజాన్ని, మన ప్రజలను మననే కాపాడుకుందాం, గంజాయి కల్తీకల్లు అల్పోజోలం, డైజోఫార్మా త్రాగడం వల్ల ప్రాణం పోతుంది ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. గంజాయి, డ్రగ్ మరియు కల్తీ కల్లు అల్ప్రాజోలం, డైజో ఫార్మా సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే ప్రజలు, పౌరులు స్టేట్ టోల్ ఫ్రీ నెంబర్ 8712671111, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100, డయల్ 100 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున డ్రగ్స్, గంజాయి సమాచారం అందించిన వారికి నగదు రివార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు.తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి మంచి హోదాల్లో స్థిరపడాలని కలలు కంటున్నారు, కానీ కొంతమంది యువత గంజాయికి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు అయ్యి తమ యొక్క జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు వారి తల్లిదండ్రుల యొక్క కలలు కలలుగానే మిగిలిపోతున్నాయి. యువత గంజాయికి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, సిద్దిపేట ఏసిపి మధు, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి సిసిఆర్బి హెడ్ కానిస్టేబుల్ భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

తొగుట ఏప్రిల్15 (ప్రజా జ్యోతి)

బీ మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన పాత్కుల రాములు (60) మరణం చాలా బాధాకరమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో మూడు రోజుల క్రితం రాములు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.. పరామర్శించిన వారిలో , రైతుబంధు మాజీ అధ్యక్షుడు బండారు స్వామి గౌడ్, యువ నాయకులు పాత్కుల బాలేష్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు..



## ఖమ్మంలో మార్వాడి యూనివర్సిటీ అడ్మిషన్ ఆఫీస్ ప్రారంభం

ఖమ్మం ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి.

ఖమ్మం నెహ్రూనగర్ లో గల పాత సి.పి.ఐ కాంప్లెక్స్ నాలుగవ అంతస్తులో మార్వాడి యూనివర్సిటీ– గుజరాత్ యొక్క ఖమ్మం రీజినల్ అడ్మిషన్ ఆఫీస్ ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిధులు, ప్రిన్సిపల్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజినీర్ రాజేష్ కుమార్ పటేల్ చేతులమీదుగా ఆఫీస్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే మార్వాడి యూనివర్సిటీ 23వ స్థానంలో నిలవడంతో పాటు న్యాక్ ఏ ప్లస్ గుర్తింపు పొందిందని అన్నారు. అదేవిదంగా సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్సి పొంది 53 దేశాల విధ్యార్ధులు యూనివర్సిటీలో



చదువుతున్నారని వివరించారు. ఈ యూనివర్సిటీ లో ప్రపంచస్థాయి ప్రమాణాలు కలిగిన సౌకర్యాలు, ఇప్పుడున్న పరిస్థితులను బట్టి మధ్య తరగతి విధ్యార్ధులు చదువుకునే విధంగా ఫీజులు నిర్ణయించామని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మిడియట్ ఉత్తీర్ణులైన 50 శాతం మార్కులు పొందిన విద్యార్థులు అర్హులని అన్నారు. మార్వాడి యూనివర్సిటిలో కోర్సులు డిప్లొమా, బిటెక్, ఎంబిఎ, ఫార్మసీ, బీఎస్సి అగ్రికల్చర్, ఫిజియోతెరఫి, ఎల్ ఎల్ బి తదితర కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఈ కర్యక్రమంలో ఆంధ్రా మరియు తెలంగాణ ఇంచార్జ్ మహేంద్ర నాయుడు గారు ,వెంకట వినయ్ గారు, భాను గారు, ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ వెంకీ నాయుడు, చరన్ అల్లప్యం, తిరుమల రెడ్డి గారు, దివ్య బాలినేని తదితరులు పాల్గొన్నారు. ఇతర వివరాలకు 7799467788 / 8886661866 నెంబర్లని సంప్రదించాలని సూచించారు.

## బిజెపికి సంపూర్ణ మద్దతిచ్చిన ఎమ్మార్పీఎస్

–కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తాం –ఎమ్మార్పీఎస్ నాయకుల తీర్మానం

తాండూర్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :

వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ఎమ్మార్పీఎస్



సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సోమవారం రోజు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వ రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం నర్సింలు మాదిగ, జిల్లా కార్యదర్శి మహేందర్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు గుడిసె గోపాల్, సూర్య ప్రకాష్,సుభాష్, పరుశు రాం,జగదీష్, ఎం శ్రీనివాస్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్త దాన శిబిరానికి విచ్చేయండి!

ప్రాణ దాతలుగా మారండి!!!
పరిగి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేడు రక్తదాన శిబిరము...

పరిగి, ఏప్రిల్ 15 : (ప్రజా జ్యోతి)

పరిగి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్. పి. కోటి రెడ్డి ఆదేశానుసారం




నేడు ఉదయం 0800 గంటలకు పరిగి పట్టణంలో ఎ.బి.ఎస్ ఫంక్షన్ హాల్ లో రక్త దాన శిబిరంను నిర్వహించడం జరుగుతుందని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. రహదారులలో రక్తాన్ని చిందించకండి రక్త దాన శిబిరంలో రక్తాన్ని దానం చేయండి అని తెలిపారు. ఇట్టి రక్త దాన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

## ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పేరుకుపోయిన గడ్డి.

–మనిషి పట్టుకుంటే అందే స్థితిలో ఉన్న విద్యుత్ తీగలు.

నవాబుపేట్ ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) నవాబుపేట్ మండల పరిధిలోని గొల్లగూడ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫారం చుట్టూ గడ్డి విపరీతంగా



పేరుకుపోయిందని అదేవిధంగా రైల్వే గేటు దగ్గర ఉన్న విద్యుత్ స్తంభాల కేబుల్ వైరు ఒక మనిషి పట్టుకుంటే అందిస్థితిలో ఉందని ఆ గ్రామస్తులు తెలిపారు. గొల్లగూడ గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్ ట్రాన్స్ఫారం చుట్టూ గడ్డి మొలిచిన దాన్ని తొలగించే నాధుడే లేదని అంటున్నారు. ట్రాన్స్ఫారం పైన ఎప్పుడైనా పీస్ వైరు పోతే కూడా లైన్మెన్ ఆ ట్రాన్స్ఫారం ఎక్కాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ట్రాన్స్ఫారం పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం కొంచెం కొంచెం ఒరుగుతూ ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ విద్యుత్ స్తంభాన్ని సరి చేయవలసిన అధికారులు అదేవిధంగా ట్రాన్స్ఫారం చుట్టూ పేరుకుపోయిన గడ్డిని కూడా తొలగించవలసిందిగా గ్రామస్తులు తెలిపారు. రైల్వే గేటు పక్కన ఉన్నటువంటి విద్యుత్ స్తంభాల కేబుల్ ప్రమాదంలో ఉందని అంటున్నారు. అనుకోని సంఘటనలో భారీ వెహికిల్ అదుపుతప్పి ఒకవేళ అటువైపు వెళితే విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదం ఉ ఒదని అంటున్నారు. ఈ సమస్య రోడ్డు ప్రక్కనే ఉండటంవల్ల మనుషులకు కూడా ఎప్పుడైనా సరే ప్రమాదం జరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి కిందికి వేలాడిన కేబుల్ వైర్ ను సరి చేస్తూ ట్రాన్స్ఫారం చుట్టూ ఉన్న గడ్డిని తొలగించి ఒరిగిన స్తంభాన్ని కూడా సరి చేయాలని గ్రామస్తులు తెలిపారు.

# గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కుంభకోణాలు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది

- గ్యారంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటేస్తే ప్రజలంతా ఆగం
- రెండు లక్షల రుణమాఫీ చేస్తానన్న రేవంత్ రెడ్డి రెండు పైసలు కూడా మాఫీ చేయలేదు
- దాన కుంభకోణంతో కోట్ల రూపాయలు స్కామ్ చేసిన చేసిన రంజిత్ రెడ్డి ఓటమి ఖాయం
- దేశాన్ని, ధర్మాన్ని రక్షిస్తున్న నరేంద్ర మోడీ పాలన ప్రజలు కోరుకుంటున్నారు
- బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి): గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ తో





ఉన్న రాష్ట్రాన్ని కుంభకోణాలు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన టిఆర్ఎస్ ని గ్యారంటీలు చెప్పి ప్రజలను నిలువునా మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. భారతదేశాన్ని హిందూ ధర్మాన్ని రక్షిస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమే అన్నారు. దేశంలో నరేంద్ర మోడీకి పోటీనే లేదన్నారు. దేశము మొత్తం ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అంటూ నినదిస్తోందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రజలందరికీ అన్ని ఇస్తున్న ప్రతిపక్షాలు మాత్రం ఏమి ఇవ్వడం లేదని దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. గ్రామాల్లోని పంచాయతీలకు సర్పంచ్లకు నేరుగా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందన్నారు. ఆ నిధులతోనే గ్రామ గ్రామాన రైతు వేదికలు, వైకుంఠ ధామాలు నిర్మించారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ఆ విషయాలు ప్రజలకు చెప్పకుండా కాళేశ్వరం, కుంభకోణాలతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆయన చెప్పారు. ఉదయం 4 గంటలకు నిద్ర లేచే మోడీ రాత్రి 11 గంటల వరకు దేశం కోసం పని చేస్తున్నారని అలాంటి నాయకుడే మరోసారి ప్రధాని కావాలని ఆకాంక్షించారు. 2024 వరకు భారతదేశం ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దేందుకు మోదీ పాటుపడుతున్నారని అన్నారు.

**కాంగ్రెస్ ఖతం:**

కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే ప్రజలంతా ఆగం కావాల్సిందేనన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అటు కర్ణాటక ఇటు తెలంగాణలో గ్యారంటీలు ఇచ్చి ఒక గ్యారెంటీని కూడా పూర్తి చేయలేదని ఆయన ఆరోపించారు. రెండు లక్షలు రుణ మాఫీ చేస్తానన్న రేవంత్ రెడ్డి రెండు పైసలను కూడా మాఫీ చేయలేదని ఎద్దేవా చేశారు. మహిళలకు 2500 రూపాయల నగదు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. 2500 రూపాయలు ఇవ్వలేని కాంగ్రెస్ నాయకులు లక్ష రూపాయలు ఎలా ఇస్తారని ఆయన విమర్శించారు. ఉచిత బస్సు టికెట్ ఇచ్చి మొత్తం ఇచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు.

**రంజిత్ రెడ్డి ఓటమి ఖాయం..**

చేవెళ్ల లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఘోరంగా ఓడిపోతారని విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి పోలీసులు, అధికారులను అడ్డం పెట్టుకొని అక్రమంగా గెలిచారని ఆరోపించారు. తను ఎంపీగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధించిన రంజిత్ రెడ్డికి ఇప్పుడు వారెలా సహకరిస్తారని విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కోళ్ల దాణ స్కాం, అంగన్ వాడి గుడ్ల కుంభకోణాలతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని రంజిత్ రెడ్డి కాజేసారని ఆరోపించారు. కబ్జాలు అక్రమాలతో రంజిత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందన్నారు. గతం ఆయన బిజెపిలోకి వచ్చేందుకు విఫల ప్రయత్నం చేశారని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. హనుమాన్ గుడిని కూల్చివేసిన వ్యక్తిని బిజెపి దగ్గరికి రానివ్వదు అన్నారు. ఈ సమావేశంలో వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, రాష్ట్ర నాయకులు శివరాజ్, పాండు గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, విశ్వజన్, నవీన్ కుమార్, వడ్ల నందుకాంగ్రెస్ రెడ్డి, రాజు నాయక్, పలువురు నాయకులు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంక్షేమమే ధ్యేయంగా,అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతోంది

మీ వాడిగా ఉంటా,మీతో నడుస్తా: డాక్టర్.జి.రంజిత్ రెడ్డి

చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

శేరిలింగంపల్లి,ఏప్రిల్15 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ కు ఓటు



వేయండి,అభివృద్ధికి సహకరించండి,హస్తం గుర్తుకే మన ఓటు,ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం 4వ రోజు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపంపల్లి తండా నందు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటించిన ఐదు న్యాయ గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని.నిరుద్యోగ యువతకు ఏడాదికి లక్ష,మహిళలకు కూడా ఏడాదికి లక్ష రూపాయలు ఇచ్చేలా కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో ప్రకటించిందని ఆయన అన్నారు.వంట గ్యాసు,పెట్రోల్ ధరలను మోడీ ప్రభుత్వం విపరీతంగా పెంచిందని,మోడీ ఏజ్ కంటే ఎక్కువగా రూ.65 ఉన్న పెట్రోల్ రేట్ రూ.109కు పెరిగిందన్నారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని,మీకు సేవ చేసుకునే అవకాశం మళ్ళీ నాకు ఓటు వేసి గెలిపించండి అని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళలు, యువకులు ఖాళీగా కాలనీవాసులు తదితరులు భారీగా ఎత్తున్న పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల కరపత్రికను ఆవిష్కరించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):

అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్,అన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా (ఏప్రిల్ 14 %–% 20), తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అగ్నిమాపక సేవల శాఖ అధికారులు ఈరోజు సైబరాబాద్ సీపీ ఆఫీసులో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను, గోడప్రతులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., ఆవిష్కరించారు.ఈ సందార్భంగా సీపీ మాట్లాడుతూ.. ఇన్సూర్ ఫైర్ సేఫ్టీ %–%కంట్రిబ్యూట్ టువార్డ్స్ నేషనల్ బిల్డింగ్ / అగ్ని భద్రతను నిర్ధారించండి %–% దేశాభివృద్ధికి సహకరించండి అనే థీమ్ తో ఈ ఏడాది అగ్నిమాపక వారోత్సవాలు జరుపుతున్నారన్నారు.ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే



అగ్ని మాపక శాఖ 101 నంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు.అనంతరం రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కువగా వేసవిలో కిచెన్,గోడౌన్ లలో ఫైర్ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తప్పనిసరిగా ఫైర్ పట్ల అందరికీ అవగాహన కలిగి ఉ ఒడాలన్నారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్, వంట గ్యాస్,ఎక్కువ వేడికి గురయ్యే వస్తువుల కారణంగా అగ్నిప్రమాదాలు జరుగుతా యన్నారు. హాస్పిటల్, స్కూల్స్,ఆఫీస్ లలో, మాల్స్, గోదాములు,కర్మాగారాలు తదితర చోట్లలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి,మాదాపూర్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్,మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి జగన్మోహన్,మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎంఏ ఫజల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంజర్ల లో కనుల పండువగా బీరప్ప స్వామి కల్యాణం

హాజరైన జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ

కొత్తూరు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)

కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి, కమరావతిదేవిల కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.కురుమ కుల ఆచారం మేరకు ఒగ్గు కళాకారులు ఒగ్గు కథ చెప్పారు.ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ..కుల ఆచార వ్యవహారాలను సంరక్షించుకునేందుకు కురుమలు తరచూ ఇలాంటి ఉత్సవాలు జరపడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా బీరప్పస్వామి పండగకు పురాతన కాలం నుంచి ఎంతో ప్రాధాన్యత ఉందని జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకుడు కడాల శ్రీశైలం, దేశాల భీమయ్య, జంగయ్య యాదవ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న ఏడు సెల్ ఫోన్స్

సీ,ఈ,ఐ,ఆర్ అప్లికేషన్ ద్వారా పట్టుకొని బాధితులకు సెల్ ఫోన్ అందించిన ఎస్ఐ రమేష్ కుమార్,

బషీరాబాద్ ఏప్రిల్15 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల పరిధిలో పోగొట్టుకున్న ఏడు సెల్ఫోన్లను సి.ఈ.ఐ.ఆర్ అప్లికేషన్ ద్వారా పట్టుకొని బాధితులకు సెల్ ఫోన్స్



అందించడం జరిగింది. ఎండి రాజోదిన్, బషీరాబాద్,ఈ నాగార్జున, క్యాద్గిర, ఎం రవి ఇందర్ చెడ్, డి నితీష్ కుమార్ కోర్విచెడ్, రాము నాయక్, హంక్య నాయక్ తండ, నరేందర్ మియాపూర్ రంగారెడ్డి, సామెల్ మైల్వార్, ఈ గ్రామాలక చెందిన వ్యక్తుల యొక్క మొబైల్ ఫోనులు, గతంలో వారు వివిధ సమయాలలో వేరువేరు ప్రదేశాలలో వారి ఫోన్లను పోగొట్టుకోవడం జరిగింది.ఇట్టి విషయంపై బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు ఫోన్ పోయినట్టు ఫిర్యాదు చేయడం జరిగింది. తదుపరి సీఈఐఆర్ అప్లికేషన్ ఉపయోగించి అట్టి ఫోన్లను పట్టుకొని సంబంధిత వ్యక్తులకు అందించడం జరిగింది అని ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు. కావున బషీరాబాద్ మండల ప్రజలు ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నచో పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ తెలిపారు. సెల్ ఫోన్ అందుకున్న వ్యక్తులు ఎస్ఐ కి వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సిగరెట్ అంటేనే హాని అందులో కూడా కల్తీ

–ధర తక్కువ అపాయం ఎక్కువ.
–గ్రామాలలో వ్యాపిస్తున్న నకిలీ సిగరెట్స్.
–వీటికి ఎమ్మార్పీ ఉండదు బార్ కోడ్ ఉండదు కంపెనీ మ్యానుఫ్యాక్చరింగ్ కూడా ఉండదు.
–అనారోగ్య పాలవుతున్న సామాన్య ప్రజలు.
–నకిలీ వాటిపైన చర్యలు తీసుకొని అధికారులు...?

నవాబుపేట్ ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) సామాన్యంగా సిగరెట్ అంటేనే ఆరోగ్యానికి హానికరం క్యాన్సర్ కారణమని తెలిసినా కూడా సిగరెట్ మత్తులో నుంచి బయటికి రాలేకపోతున్నాను కొంతమంది ప్రజలు



ఉంటారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా బాధాకరమని అంటున్నారు. ఈ సిగరెట్లు ధర తక్కువ ఉంటది కానీ దాని నుంచి వచ్చే అపాయాన్ని ఎవరు కూడా తప్పించుకోలేరని అంటున్నారు. నకిలీ వాటి వలన ధర తక్కువగా ఉండి సిగరెట్ పెద్దగా ఉండటం వలన ఎక్కువ అటువైపు మొగ్గు చూపడం జరుగుతుందన్నారు. సిగరెట్ గ్రామాలలో వ్యాపిస్తే వచ్చిందని అంటున్నారు. కిరాణా షాప్ వాళ్లకి వీధి నుంచి వచ్చే లాభం ఎక్కువగా ఉండటం వల్ల వారు కూడా సిగరెట్ అమ్మటానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారు అన్నారు. ఈ సిగరెట్ ఇక్కడ తయారవుతారో తెలియదు వాటికి ఎమ్మార్పీ ఉండదు అలాగే బార్కోవడం ఉండదు కంపెనీ పేరు కూడా ఉండదు ఇటువంటివి మాలు మూల ప్రాంతాల్లోకి రావడం చాలా వింటూ రమ్మంటున్నారు. వీటి వలన ప్రజలు ఎక్కువ అనారోగ్య పాలయ్యే అవకాశముందని అంటున్నారు. వీటి పైన కొన్ని ప్రాంతాలలో మాత్రం అధికారులు రైటింగ్ చూసి నియంత్రణలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు కానీ గ్రామీణ ప్రాంతాలలో మాత్రం ఏ ఒక్క అక్కడ స్థానిక అధికారులు కానీ ఉ న్నతాధికారులను స్పందించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తమ చర్యలు తీసుకుని వాటినరికట్టేందుకు చర్యలు తీసుకోవాలంటున్నారు.

# ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు

– కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు – ఆందోళనలో రైతులు



మంథని, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యుల నియామకంలో తాత్సారం వల్ల ధాన్యం కొనుగోలు నిలిచిపోయింది. ఇన్చార్జిల నియామకంలో కాంగ్రెస్ నాయకుల ఆధిపత్య పోరుకు రైతులు బలి కావలసిన పరిస్థితులు నెలకొన్నాయి. తాము సూచించిన వారినే ఇన్చార్జిలుగా నియమించాలని గ్రామాల్లో ఆధిపత్యపరు సాగుతోంది. ఈ విషయంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎటు తేల్చుకోలేక పోతున్నాడని సమాచారం. కాంగ్రెస్ పార్టీ నాయకుల చర్యల వల్ల కల్లాల్లో ధాన్యం పోసిన రైతుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. వర్షం పడితే బాధ్యులు ఎవరు బాధ్యులని రైతులు ప్రశ్నిస్తున్నారు. మంథని మండల పరిధిలో వెసంగి వరి కోతలు ముమ్మరయి పది రోజులు దాటిపోయింది. గత పది రోజుల నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరుతోంది. ఇప్పటికే ధాన్యం కుప్పలు తెప్పలుగా వచ్చి చేరింది. రైతులు కల్లాల్లో ఆరబోసి కాంట కోసం ఎదురుచూస్తున్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు కూడా ఇప్పటి వరకు జరగలేదు. కల్లాలకు రావలసిన బార్ధాన్ ,సుతిలి, కాంటాలు ఇప్పటికీ కల్లాలకు చేరలేదు. ప్రభుత్వం మారిన క్రమంలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నియామకం జరగలేదు. దీంతో కల్లాల నిర్వహణ ప్రశ్నార్థకంగా తయారయింది. కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు గన్ని సంచులు చేరలేదంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అకాల,వడగండ్ల వర్షాలు వచ్చి దాన్యం తడిసిపోతే తమ పరిస్థితి ఏంటని, దానికి బాధ్యులు ఎవరు అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా లారీల సమస్య మరో విధంగా ఉంది. బార్ధాన్, కాంటాలు చేరవేసే లారీలు ఇంతకుముందు మిల్లర్లు చేరవేసేవారు. ప్రస్తుతం మంథనిలో లారీ అసోసియేషన్ ఏర్పాటు కావడం ధాన్యం చేరవేసేందుకు తమ లారీలనే వినియోగించాలని అసోసియేషన్ మొండికేసి కూర్చుంది. ఈ పీఠముడిని విప్పే బాధ్యత సివిల్ సప్లై, పిఏసిఎస్ వారిపై ఉండగా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. దీంతో సుమారు మండలంలోని 38 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం నిలిచిపోయింది. దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు ధాన్యం వ్యాపారులు నేరుగా పొలాల వద్దకే వెళ్లి క్వింటాలుకు రూ. 1600 చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు రా వద్దని జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించిన అధికారుల్లో ఎలాంటి మార్పు రాలేదు.

# పద్మశాలీయుల అభివృద్ధికి కృషి చేస్తా

– రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పద్మశాలీయుల అభివృద్ధి కి కృషి చేస్తామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. సోమవారం స్థానిక మార్కండేయ కాలనీ లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రాజ్ ఠాకూర్ హాజరై కండువాలు కప్పి వారిని పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మదాలీయులు ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. పద్మశాలి కులస్తుల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సేవా సంఘం పంక్షన్ హాల్ పూర్తి నిర్మాణం చేస్తామని , పద్మశాలీ వ్యాపారస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. సోడాలు, పచ్చళ్ళు సంఘం వారి జీవనోపాధి కోసం పథకాలు, ఇండ్లు లేని వారికీ గృహాలను అందిఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బండారు రాయమల్లు, బూర్ల దామోదర్ తో పాటు టిడిపి, బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అనుమ రాజమల్లు, గుండేటి శంకర్, సిరిమల్ల జయరాములు, సిరిపురం మాణిక్యం, తాటికొండ రవీందర్, కానుగంటి నారాయణ, కన్నం ప్రభాకర్ ఉన్నారు. పద్మశాలి సేవా సంఘం ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో పద్మశాలీ సేవా అధ్యక్ష, కార్యదర్శులు బండారి రాజమల్లు, బూర్ల దామోదర్, పొపా అధ్యక్షులు వడ్డేపల్లి దినేష్ , మహిళా సంఘం మాటేటి మౌనిక, యువజన సంఘం మాటేటి సతీష్, వేణు, నాయకులు వెంగల బాపు, దాసరి ఉమ, సాంబమూర్తి, కాంగ్రెస్ కార్పొరేటర్లు కొలిపాక సుజాత, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తఫా, నాయకులు పాతిపల్లి ఎల్లయ్య, ప్రకాష్, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, అనుమ సత్యనారాయణ, ఆడేపు రవి, దేవేనపల్లి చక్రపాణి పాల్గొన్నారు.

### రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

– కాంగ్రెస్ పార్టీలో నూకలమర్రి వాసుల చేరికలు





వేములవాడ, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామం నుండి బిఆర్ఎస్ మండల నాయకులు, ఏసుక్రీస్తు శిష్య బృందం సభ్యులు, యాదవ సంఘం సభ్యులు, రజక సంఘం సభ్యులు సోమవారం భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి, కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్నా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయలన్నారు..రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. పేద ప్రజలకు,ఎస్సి,ఎస్టీ,బీసీ లకు సంక్షేమ పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్,బీజేపీ ప్రభుత్వల వలన కేంద్ర,రాష్ట్రలకు ఒరిగింది ఏమి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్రంలో, దేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. దేశంలో,రాష్ట్రంలో పేద ప్రజలకు కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రజా పాలనకు స్వీకారం చుట్టారని దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో అధికారంలోకి వచ్చిన గత పాలకులు తెలంగాణ పదాన్ని దూరం చేసుకున్న నాడే ప్రజలతో పేగు బంధం తెగిపోయింది అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచుతూ సామాన్యులను రోడ్డున పడేస్తుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు రొమాల ప్రవీణ్, యాదవ సంఘనికి చెందిన మెడిదల పరుశరాములు,మెడిదల శ్రీనివాస్,పోట్ల మధు,ఏసుక్రీస్తు శిష్య బృందం బస రాజు, రజక సంఘం చెందిన కొత్తకొండ రమేష్, దేవయ్య, హమాలి సంఘానికి చెందిన సుంకపాక శంకరయ్య వారి ఆధ్వర్యంలో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

# ఏప్రిల్ 26 లోగా పుస్తక విక్రేతలు దరఖాస్తులు సమర్పించాలి

– డీఈఓ డిమాధవి



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ -15: జిల్లాలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అన్ని మీడియముల ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విక్రయించుటకు ఆసక్తి గల విక్రేతలు ఏప్రిల్ 26 లోగా దరఖాస్తు సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యా సంచాలకుల ఆదేశాల ప్రకారం 2024-25 విద్యా సంవత్సరంలో అన్ని మీడియంలలో ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విక్రయించుటకు ఆసక్తి గల విక్రేతలు తమ దరఖాస్తుతో పాటు వెయ్యి రూపాయల డిడి జిల్లా విద్యాశాఖ అధికారి, పెద్దపల్లి పేరున తీసి ఏప్రిల్ 26లోగా సమర్పించి అనుమతి పొందాలని అన్నారు. అనుమతి లేకుండా ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

### కాంగ్రెస్ ఓబీసీ సెల్ అదనపు

# బాధ్యుడుగా పులి ఆంజనేయులు గౌడ్



కరీంనగర్, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి): రానున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి విజయమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ రాష్ట్రంలోని పార్లమెంట్ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పక్షాన సమన్వయకర్తలను నియమించారు. ఇందులో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఓబీసీ సెల్ అదనపు బాధ్యులుగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడైన పులి ఆంజనేయులు గౌడ్ ని నియమించారు. ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితో పాటు కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణానికి పాటుపడతానని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, నాయకత్వంలో మరింత సమర్థవంతంగా పనిచేస్తానని, టిఆర్ఎస్ బిజెపి రాక్షస పాలనపై ఆలు పెరుగని పోరాటం చేస్తానని పులి ఆంజనేయులు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకి, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి డా. కవ్వంపల్లి సత్యనారాయణకి, ఓబీసీ సెల్ పీసీసీ ప్రెసిడెంట్ నూతి శ్రీకాంత్ గౌడ్, వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డికి, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురమళ్ళ శ్రీనివాస్ కి, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ప్రణవ్ కి, పులి ఆంజనేయులు గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా పెద్దమ్మ-పెద్ది రాజుల కళ్యాణ మహోత్సవం

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు





వేములవాడ, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలోని శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామినివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో వార్షికోత్సవ వేడుకలు



వేములవాడ, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో ఐసిడిఎస్ సీడీపీఓ ఎల్లయ్య ఆదేశాల మేరకు మహాలక్ష్మివీధి ఎస్సీ కాలనీ, మహాలక్ష్మి వీధి అంగన్వాడి కేంద్రాలలో సోమవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సూపర్వైజర్ కనకమ్మ, అంగన్వాడి టీచర్లు కృష్ణకుమారి సరోజన యాక్టివిటీస్ పోగ్రాం చేయించి, ప్రీ స్కూల్ పై తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణీలు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ కళ్యాణంకు పట్టుచీర నేసిన నేతన్న



సిరిసిల్ల, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్లకు చేనేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ రెండు గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి పట్టుదారాలతో పట్టుచీరను రూపొందించాడు. ఈ పట్టుచీర కొంగులో సీతారాముల కళ్యాణం బొమ్మనేయడం విశేషం. ఈ సందర్భంగా వెల్ది హరిప్రసాద్ మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణంకు సిరిసిల్ల నుండి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగా చేనేత మగ్గంపై సీత రాముల కళ్యాణం ప్రతిరూపం, అంచులో భద్రాద్రి దేవాయాయం, సీతారాముల ప్రతిరూపాలు, శంకు చక్ర నామాలు, జైశ్రీరామ్ పేర్లతో ఆరు రోజుల పాటు శ్రమించి, ఈ చీరను చేనేత మగ్గంపై నేశానని తెలిపారు. ఈ చీర యొక్క బరువు 800 గ్రాములు ఉంటుందని, దీన్ని దేవాదాయ శాఖ మంత్రికి చూపించి, సీతారాముల కళ్యాణంకు అందిస్తానని తెలిపాడు.

# కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

– కేంద్రాల తనిఖీలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



సిరిసిల్ల, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి): రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల, అంకుసాపూర్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సోమవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో వసతులను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం తంగళ్లపల్లిలోని సప్తగిరి ఇండస్ట్రీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2203, గ్రేడ్ బీ రకానికి రూ. 2183 నిర్ణయించిదని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని తెలిపారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ భక్తాంజనేయ రుక్మిణీ

# విఠలేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



సిరిసిల్ల, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి): సిరిసిల్లలోని గాంధీనగర్ లో గల శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ కాళభైరవ స్వామి ప్రతిష్ఠ, గోపుర కలశ పూజ కొరకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్యులు, శ్రీ మధుసూదనానంద సరస్వతీ స్వామి శ్రీక్షేత్రం నాచారంగుట్ట వారి ఆశీస్సులతో శ్రీశుకానంద నాథ దీక్షానామాంకిత బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ ఆధ్వర్యంలో గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ఠ వైభవముగా నిర్వహించారు. ఆలయంలోని వినాయకుడు, శివుడు, అమ్మవారి వెండి కవచములు అలంకరించారు. శ్రీ కాలభైరవ స్వామి వారి యంత్ర ప్రతిష్ఠా విగ్రహ ప్రతిష్ఠ ను శ్రీ కాల భైరవస్వామి విగ్రహాదాత కాలభైరవ గురుసంస్థాన్ మఠం, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ వారి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, నేత్రోన్మాలనం, మహాబలి నివేదన, శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర స్వామి దేవాలయ గోపురం (కలశ పూజ) కార్యక్రమములు వైభవముగా నిర్వహించారు. దీప స్థంభ స్థాపన పూర్ణాహుతి, కుంభాభిషేకం, ఆశీర్వాదం, ఋత్విక్సన్మానం నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, మాజీ టెక్స్ టైల్స్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, స్థానిక వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ-పూర్ణచందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడేపు రవీందర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విఠల్, కౌన్సిలర్లు గడ్డం చందన- భగవాన్, పోచవేని సత్య ఎల్లయ్య, గుండ్లపెల్లి రామానుజం, లింగంపెల్లి సత్యనారాయణ, అడ్డగట్ల మాధవి-మురళి, గుడ్ల శ్రీనివాస్, రాపెల్లి అరుణ-లక్ష్మినారాయణ, గెంట్యాల శ్రీనివాస్, కల్లూరి రాజు, మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, రాపెల్లి లక్ష్మి దేవదాస్, దార్ల సందీప్, ఆలయ అధ్యక్షులు వడ్లకొండ ఆనందం, కార్యదర్శి కుడిక్యాల శంకర్, ఉపాధ్యక్షులు కొడం అమర్నాథ్, సహాయ కార్యదర్శి పత్తిపాక వేణుగోపాల్, కోశాధికారి కొమాకుల ఆంజనేయులు, యేముల నారాయణ, కొడం నారాయణ, తడుక విశ్వనాథం, స్వర్గం ప్రసాద్, అంకారపు కృష్ణహరి, గుండ్లపెల్లి శ్రీనివాస్, మంగళారపు ప్రభాకర్, ఆలయ కార్యవర్గ సభ్యులు అంకారపు జ్ఞానోభ, రాపెల్లి సంతోష్, మ్యాన రాంప్రసాద్, నల్ల ప్రదీప్, వావిలాల ఆనందం, గెంట్యాల గోపి, శ్రీపతి పరుశురాం, పంతం రవి, అన్నల్ దాస్ రాకేశ్, ముదిగంటి వేణు, వంగరి గోపి, పులి అనిల్, భక్తులు పాల్గొన్నారు.

### వడదెబ్బ నుండి ఎలా రక్షించుకోవడం పట్ల

# కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసిన మున్సిపల్ అధికారులు



మెట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి) : తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ఆదేశాలతో వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని వడదెబ్బ నుండి ఎలా రక్షించుకోవడం పట్ల పలు అంశాలపై కరపత్రాలను మున్సిపల్ అధికారులు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వడదెబ్బ తగలకుండా ఉండటానికి చేయవలసిన పనులు సరిపడా నీరు త్రాగడం, సూర్య రష్మీ నేరుగా పడకుండా జాగ్రత్త వహించడం, మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు ఇంటిలోనూ ఉండడం చేయాలన్నారు, మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు బయటకు వెళ్ళకూడదన్నారు, ఎండలో పనిచేయడం, ఆటలాడడం, ఆల్కహాల్ టీ, కాఫీ, స్వీట్స్, చల్లని డ్రింక్స్ తీసుకోవడం, చెప్పులు వేసుకోకుండా బయట తిరగడం మంచిది కాదన్నారు., మధ్యాహ్నం పూట నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలను, పెంపుడు జంతువులను ఎక్కించ వద్దన్నారు. ఈకార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్,లతో పాటు పలు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కథలాపూర్, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలం తాండ్రియాల తాజా మాజీ సర్పంచి గడీల గంగప్రసాద్, తుర్తి మాజీ సర్పంచి గంగ భూమయ్య వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. సోమవారం తాండ్రియాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల ఆధారంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను సంక్షేమ అభివృద్ధి వైపు నడిపించేందుకు కట్టుబడి ఉందన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకునే నాయకునికి అవకాశం ఇవ్వాలని, కానీ మతం పేరిట ఓట్లు అడిగే వారికి అవకాశం ఇవ్వొద్దన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోనే మొదటి ప్రాధాన్యత క్రమంలో మన నియోజకవర్గంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పెట్టారని త్వరలోనే కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. వారితో పాటు జక్కని ప్రసాద్, చెన్నవేని ప్రకాష్, అల్లూరి జనార్దన్ రెడ్డి, గడిల గంగరెడ్డి, చాంద్ పాషా, గడిల లక్ష్మణ్, సంగెపు గంగరాజు, నల్ల చిన్నారెడ్డి,అల్లూరి వెంకటరెడ్డి, మహేష్, అశోక్, తుర్తికి చెందిన నరేష్, గణేష్, అశోక్, నవీన్, అజయ్, హరీష్, గంగరాజం, శంకర్ పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు తోట్ల అంజయ్య, మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, కాంగ్రెస్ నాయకులు డీసీసీ మెంబర్ చెదలు సత్యనారాయణ, శ్రీహరి, హరిప్రసాద్, కృష్ణచారి, కట్ట శంకర్, భైర మల్లేష్, దేవయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు అరుణ్, వినోద్, ధర్మేందర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ కేసులో కవితకు

# రిమాండ్ పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

రౌస్ అవెన్యూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కోర్టులిక్కర్ స్కామ్ కేసులో కవితను మూడు రోజులు సీబీఐ కస్టడీకి అప్పగించారు. ఈ మూడు రోజుల కస్టడీ నేటితో ముగియడంతో.. ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా సీబీఐ తరఫు న్యాయవాదులు, కవిత తరఫున న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. సాక్ష్యాలను కవిత ముందు పెట్టి విచారించామని.. విచారణకు ఆమె



సహకరించలేదని సీబీఐ ఆరోపించింది. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కవితను 9 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించింది. దీని ప్రకారం.. కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీలో ఉండనున్నారు. కోర్టులోకి వెళ్లే ముందు కవిత జై తెలంగాణ నినాదం చేశారు. వాదనల అనంతరం కోర్టు నుంచి బయటకు వచ్చిన ఆమె.. మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది సీబీఐ కస్టడీ కాదని.. బీజేపీ కస్టడీ అని ఆరోపించారు. బయట బీజేపీ వాళ్లు అడగిందే.. లోపల సీబీఐ అడుగుతోందన్నారు. రెండు నెలల నుంచి అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని, కొత్తగా ఏమీ లేదన్నారు కవిత. కాగా, కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు తీహార్ జైల్లో ఉండనున్నారు. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల వ్యవహారంపై కవితను ప్రశ్నించామని.. లేని భూమి ఉన్నట్టుగా చూపి అమ్మకానికి పాల్పడిన విషయంపై ఆమె ఎలాంటి సమాధానం ఇవ్వలేదన్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించేలా కవిత సమాధానాలు చెప్పిందని చెప్పుకొచ్చారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్‌తో జరిగిన సమావేశాలపైనా ప్రశ్నించినట్లు తెలిపారు. అడిగిన ప్రశ్నలకు సూటిగా సరైన సమాధానాలు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఆమె విచారణను, సాక్షులను ప్రభావితం చేయగలిగిన పలుకుబడి కలిగిన వ్యక్తి అని అన్నారు. కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయడంతో పాటు, చెరిపేసే అవకాశం ఉందన్నారు. కేసుకు సంబంధించి డిజిటల్ పరికరాలను, డాక్యుమెంట్లను పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆమెకు 14 రోజుల పాటు జుడిషియల్ రిమాండ్ విధించాలని కోరుతున్నామని రిమాండ్ అప్లికేషన్‌లో సీబీఐ పేర్కొంది.

## న్యాయ వ్యవస్థలను అణగదొక్కాలని చూస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు హానికరమని పేర్కొన్నారు. రాజకీయ ప్రముఖుల అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసుల్లో నిందితులుగా ఉన్న వారు న్యాయవ్యవస్థకు భంగం కలిగేలా ప్రవర్తిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఈ తరుణంలో న్యాయవ్యవస్థపై ప్రజలకు అపనమ్మకం కలుగుతుందని ఆరోపించారు. ఈ ప్రక్రియలు న్యాయవ్యవస్థ పనితీరును కించపరిచేలా ఉన్నాయని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే కోర్టులను వాడుకుంటున్నారని, ఇబ్బంది



పెట్టేందుకు కొందరు యత్నిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఉద్దేశ్యపూర్వకంగానే ప్రకటనలు కూడా చేస్తున్నారని లేఖలో ప్రస్తావించారు. కోర్టులను ఇన్‌ఫ్లుయెన్స్ చేయడం ఈజీ అంటూ పలువురు చేస్తున్న వ్యాఖ్యల పట్ల ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు 600 మంది లాయర్లు కలిపి లేఖను రాశారు. అనవసన ఒత్తిళ్ల నుంచి న్యాయవ్యవస్థను రక్షించుకోవాలని కోరారు. కోర్టుల తీర్పులను ప్రభావితం చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంలోని న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు.

## బిఆర్ఎస్‌కు

# వరుస షాక్‌లు

మొదటిపేజీ తరువాయి..

చేశారు. అవిశ్వాసానికి పరోక్షంగా 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు సహకరించారు. మొత్తం 49 మంది కౌన్సిలర్లకు గానూ, కాంగ్రెస్‌కు 27, టీఆర్ఎస్‌కు 16, బీజేపీకి ఆరుగురు ఉన్నారు. అవిశ్వాస తీర్మానం సమయంలో కోరం సరిపోక పోవడంతో కాంగ్రెస్ కు అనుకూలంగా 9మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరయ్యారు. బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న ఈ 9మంది కౌన్సిలర్లు ప్రత్యేక క్యాంపు నుంచి నేరుగా సమావేశానికి హాజరయ్యారు. బలపరీక్షలో జాహ్నవిని ఓడించడానికి ముందుగానే స్కెచ్ వేయగా.. వీరికి బీఆర్ఎస్‌కు చెందిన ముఖ్య నేత అండగా నిలిచినట్లు తెలుస్తోంది. అవిశ్వాసానికి అనుకూలంగా 27 మంది చేతులు ఎత్తడంతో తీర్మానం నెగ్గింది. దీంతో కొత్త ఛైర్మన్‌గా గడ్డం ఇందుప్రియను ఎన్నుకున్నారు. బీజేపీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకాలేదు. ఇందుప్రియ కామారెడ్డి 8వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్నారు. ఆమె అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయం బయట టపాసులు కాల్చి స్వీట్లు పంచుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.

# ఇంటింటికి నల్లా ద్వారా తాగునీరు

-ప్రజలకు అవసరమైన తాగు నీటిని సరఫరా చేయడంపై మిషన్ భగీరథ అధికారులు దృష్టి పెట్టాలి
-పంచాయతి రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి): వనపర్తి, గద్వాల జిల్లాల్లోని అన్ని జలాశయాల్లో జులై,ఆగష్టు వరకు సరిపడ తాగు నీరు ఉన్నందున ప్రతి గ్రామ%శీ%,ప్రతి మున్సిపాలిటీకి నల్లా ద్వారా తాగునీటిని అందించడం జరుగుతుందని పంచాయతి రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్



సుల్తానియా అన్నారు.సోమవారం జిల్లాలోని జలాశయాల్లో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి సరఫరా పై తెలుసుకునేందుకు వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలను సందర్శించారు. వనపర్తి జిల్లాలోని రామన్ పాడు, గోపాల్ దిన్నె రిజర్వాయర్లలో ఇన్ టేక్ వెల్ లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి. కృపాకర్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు.రిజర్వాయర్లలో నీటి మట్టం,ఎన్ని రోజులకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయి, అన్ని ఇంటెక్ వెల్ వద్ద మోటార్లు నడుస్తున్నాయా అనే వివరాలను మిషన్ భగీరథ అధికారులను అడిగి తెలుసుకున్నారు.గోపాల్ దిన్నె రిజర్వాయర్ వద్ద ముఖ్య కార్యదర్శి మీడియా తో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం వేసవి లో తాగు నీటి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ఇందులో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లు తాగు నీటిపై క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎక్కడ తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.అత్యవసరం అయితే ప్రత్యామ్నాయ మార్గాలు బోరు మోటార్ల ద్వారా తాగు నీరు సరఫరా చేయించే విధంగా ఇప్పటికే అన్ని ముందస్తు చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు.వనపర్తి, గద్వాల జిల్లాల్లోని అన్ని జలాశయాల్లో జులై, ఆగష్టు వరకు సరిపడ పుష్కలమైన తాగునీరు ఉన్నాయని మిషన్ భగీరథ అధికారులు వాటిని క్రమం తప్పకుండా పంపింగ్ చేసి ప్రజలకు అవసరమైన తాగు నీటిని సరఫరా చేయడం పై దృష్టి సారించాలని ఆదేశించారు.ఎక్కడా అంతరాయలు లేకుండా వనపర్తి జిల్లాలోని 392 హాబిటేషన్లు,5మున్సిపాలిటీలకు నీటి సరఫరా అందించాలని,ఎక్కడైనా సమస్య వస్తె వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.తాగు నీటి సరఫరాలో ఏ ఒక్క హాబిటేషన్ ఎల్లో, ఆరంజ్ లేదా రెడ్ కేటగిరి లో ఉండడానికి వీల్లేదని, అన్నీ హాబిటేశన్లు గ్రీన్ కేటగిరీ లోనే ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఇంటికి వంద శాతం తాగునీరు అందించడమే మిషన్ భగీరథ లక్ష్యమని అందుకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఆదేశించారు.ఎక్కడైనా చిన్న సమస్య వచ్చి ఒకరోజు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే ప్రజలు ఆందోళనకు గురి అయి అపోహలు పడకుండా వెంటనే ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నీటి సరఫరా చేయాలని ప్రజలకు నీటి సమస్య ఉండదు అనే భరోసా ఇవ్వాలని సూచించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నీటి సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం దిశగా ఆలోచించి పరిష్కరించాలని, అధికారుల స్థాయిలో కాని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ప్రత్యేక అధికారులను సూచించారు.విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.నీటి సరఫరాపై సరైన వివరాలు అందించకపోవడం తో డీపీవో రమణ మూర్తి పై ముఖ్యకార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు.మిషన్ భగీరథ ఈ. ఎన్ .సీ కృపాకర్ రెడ్డి, సీ. ఈ . చెన్నారెడ్డి, మిషన్ భగీరథ ఎస్.ఈ జగన్ మోహన్, ఈ.ఈ మేఘా రెడ్డి,జడ్పీ సీఈవో యాదయ్య,ఇంచార్జ్ డీ ఆర్ డీ వో నాగేంద్ర,మిషన్ భగీరథ ఏఈ లు,ఇతర అధికారులు ముఖ్య కార్యదర్శి వెంట పాల్గొన్నారు.

## ఈడీ ఎవరిని

# టార్గెట్ చేయడం లేదు

మొదటిపేజీ తరువాయి..

వాటిని సంధిస్తోందని విమర్శలు వస్తున్నందున మోదీ వాటిపై కూడా స్పందించారు. గత కొన్ని నెలలుగా బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడిన వారి ఇంటికి తెల్లవారేసరికి.. ఈడీ, సీబీఐలు వెళ్లి భయపెడుతున్నాయని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. దీనిపై స్పందించిన మోదీ.. ఈడీ ఎవరని టార్గెట్ చేయడం లేదని, దాని పని అది చేసుకుంటూ పోతోందన్నారు. ఇప్పటికి వరకు ఈడీ అరెస్ట్ చేసిన వారిలో కేవలం.. 3 శాతం మంది మాత్రమే రాజకీయ నాయకులు ఉన్నారని మోదీ అన్నారు. మిగిలిన 97 శాతం మంది వ్యాపారవేత్తలు, అధికారులేనని మోదీ ప్రతిపక్షాలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గతంలో పనిచేసిన మాదిరిగానే ప్రస్తుతం ఈడీ పనిచేస్తోందన్నారు. ఈడీ పలువురుపై కేసులు పెట్టడమే కాదని.. లక్షల కోట్లను సీజ్ చేస్తోందని గుర్తు చేశారు. అక్రమ సంపాదనను మాత్రమే ఈడీ వెలికితీస్తోందని.. సామాన్య ప్రజలను ఎవ్వరినీ ఇబ్బందులకు గురిచేయలేదన్నారు. ఎన్నికల నేపథ్యంలో మోదీ.. ప్రతిపక్షాలు అస్త్రంగా



చేసుకున్న వాటిపై కౌంటర్ ఇవ్వడం హాట్ టాపిక్ గా మారింది.

## గతం కన్నా మిన్నగా ధాన్యం

# కొనుగోళ్లు

మొదటిపేజీ తరువాయి..

ముందుకువెళ్తోందని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ఈ ఏడాది తప్ప.. గతంలో ఎప్పుడూ సమర్థవం తంగా ధాన్యం కొనుగోలు జరగలేదన్నారు. రైతులు ధాన్యం మద్దతు ధరలకే అమ్ముకోవాలన్నారు. మేం ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం.




ఇది మా గ్యారంటీ. గత ఏడాది 7,031 కొనుగోలు కేంద్రాలు ఉంటే.. ఇప్పుడు 7,149 ఏర్పాటుచేస్తున్నాం. ఇప్పటికే 6,919 కేంద్రాలు ప్రారంభించాం. కొన్నిచోట్ల ట్రేడర్లు కనీస మద్దతు ధర కన్నా ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేసేలా ఆదేశాలిచ్చాం. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో బ్యాంకుల ద్వారా చెల్లించేందుకు చర్యలు తీసుకున్నాం. తెలంగాణ రైతులు ఒక్క గింజ ధాన్యం కూడా కనీస మద్దతు ధరకు తక్కువకు అమ్ముకోవద్దు. వ్యవసాయ ఉ త్పత్తులలో లాభనష్టాలను చూడకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. గత ప్రభుత్వం పౌర సరఫరాల శాఖను అస్తవ్యస్తం చేసింది. ప్రతీ జిల్లాలో రేషన్ బియ్యం రీసైకిలింగ్ మాఫియా తయారైందని ఉత్తమ్ అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 272 కంటే ఎక్కువ స్థానాల్లో గెలుస్తుందని, జూన్ 9వ తేదీన ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.తప్పకుండా అన్ని గ్యారంటీలకు కట్టుబడి ఉన్నామని.. అమలు చేస్తామని హామీ ఇచ్చారు. 100 హామీలు ఇచ్చి పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. తాము ఐదు హామీలను ఇచ్చి 70 రోజుల్లో అమలు చేశామని తెలిపారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో పూర్తిగా సమర్థవంతంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. రైతులకు ధాన్యం విషయంలో ప్రభుత్వం అన్యాయం చేస్తుందటూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న ఆరోపణలేనని అన్నారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు ఎప్పుడు సమర్థవంతంగా జరగలేదని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యాన్ని సమర్థవంతంగా కొంటున్నామని.. ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోవద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను 2022-23 ఏప్రిల్ 9వ తేదీన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చి 23వ తేదీనే ఈ కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. గత ఏడాది 7031 ఉంటే ఇప్పుడు 7149 పెంచామని తెలిపారు. ఇప్పటికే 6919 కేంద్రాలు ప్రారంభించామన్నారు. ఈ సమయానికి గత ఏడాది 335 ధాన్యం కేంద్రాలు మాత్రమే ప్రారంభించారని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రతి రైతుకి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి ధాన్యం వేలంలో అదనపు ఆదాయం వస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో లాభనష్టాలను చూడకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. గత ప్రభుత్వం ఎక్కువ నిల్వ ఉన్న యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. పౌర సరఫరాల శాఖను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా నడిపించిందని మండిపడ్డారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం రిసైక్లింగ్ మాఫియాగా తయారైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇండియా కూటమికి 272 స్థానాలకు పైగా గెలుచు కుంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని తెలిపారు. రాహుల్ గాంధీ జూన్ 9వ తేదీన ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. తన అనుభవంతో చెబుతున్న ఇండియా కూటమి తప్పకుండా గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో 70 రోజుల్లో 5 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.

## కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు...

మనోహరాబాద్,ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి ) మండలంలోని ఎన్నికల దృశ్య ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన మనోహరాబాద్ పోలీసులు.సోమవారం, తూప్రాన్ సిఐ కృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో స్థానిక ఎస్సై కరుణాకర్ రెడ్డితో కలిసి కోనాయిపల్లి ( పిటి ) రంగయ్యపల్లి, చెట్ల గౌరారం,గ్రామాలలో వాడవాడలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ. ప్రతి ఒక్కరూ భయపడకుండా ప్రలోభాలకు గురికావొద్దని ఓటు హక్కు ఒక ఆయుధమని అలాంటి ఓటును ధైర్యంగా ఓటు హక్కు ఉపయోగించుకోవాలి.ఓటు హక్కు 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని. తూప్రాన్ సీఐ కృష్ణ అన్నారు. మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.



## సుప్రీంలోనూ కేజ్రీకి దక్కని ఊరట

మొదటిపేజీ తరువాయి..

సుప్రీంకోర్టులోనూ నిరాశే ఎదురైంది. కేజ్రీవాల్‌కు అత్యున్నత న్యాయస్థానంలోనూ ఊరట లభించలేదు. ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. ఈ అరెస్ట్ ఛాలెంజ్ పిటిషన్‌ను ఏప్రిల్ 29న విచారిస్తానని జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం స్పష్టం చేసింది. అదే సమయంలో కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఈడీకి నోటీసులు జారీ చేసింది సుప్రీం ధర్మాసనం. ఏప్రిల్ 24వ తేదీ లోపు సమాధానం చెప్పాలని ఈడీని ఆదేశించింది సుప్రీంకోర్టు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేయాలంది.



ఈడీ అరెస్ట్, ట్రయిల్ కోర్టు కస్టడీని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. అంతకుముందు.. కూడా తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో, ఢిల్లీ హైకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను రెండు కోర్టులు తిరస్కరించగా.. ఇప్పుడు సుప్రీంకోర్టు సైతం విచారణను తరువాత చేస్తానని చెప్పింది. దీంతో కేజ్రీవాల్ మరికొన్ని రోజులు జైల్లో ఉండక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇదిలాఉంటే.. ఢిల్లీ లిక్కర్ కేసులో సీఎం కేజ్రివాల్‌కు ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించింది రౌస్ అవెన్యూ కోర్టు. కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. దీంతో ఆయన్ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. ఢీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కి నోటీసులు జారీ చేసింది. అయితే కేజ్రీవాల్‌కు మధ్యంతర ఉపశమనం లభించలేదు. కేజ్రీవాల్ పిటిషన్‌పై తక్షణ విచారణకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. ఈ పిటిషన్‌పై విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 24న నోటీసులపై సమాధానమిస్తామని ఇడి తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఎఎస్‌జి ఎస్.వి. రాజులు కోర్టుకు తెలిపారు. లిక్కర్ స్కామ్‌కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్ అరెస్టును ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. ఇడి అరెస్టు చట్టవ్యతిరేకం కాదని జస్టిస్ స్వర్ణకాంత పేర్కొన్నారు. దీంతో తన అరెస్టును సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న ఇడి అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయనకు 15 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఆ కస్టడీ కూడా నేటితో ముగియనుండటంతో కేజ్రీవాల్‌ను నేడు కోర్టులో హాజరుపర్చనున్నారు.

## పసుపు ధరలు పెరుగడంతో

# రైతుల ఆనందం

మొదటిపేజీ తరువాయి..

గురువారం రైతు మల్లయ్య క్వింటాల్ పసుపును రూ.20,150కు అమ్మాడు. దాదాపు 13 ఏళ్ళ తర్వాత పసుపు ధర రూ.16వేల దాటింది. 2011లో ఆల్ టైం రికార్డు ధర రూ.16,166 కాగా.. ఈరోజు ఆ దాన్ని బ్రేక్ చేస్తూ క్వింటాల్ పసుపు రూ.20వేలు పలికింది. కాగా.. ఈసీజన్‌లో పసుపు ధర రూ.20వేలు దాటుతోందంటూ గత కొన్నాళ్లుగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చెబుతున్న మాట ఈరోజు నిజమైంది. పసుపు ధర భారీగా పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ప్రతీకారం తీరిందన్న ఇరాన్..

ప్రతిదాడి చేస్తామన్న ఇజ్రాయెల్
ఇజ్రాయెల్ ప్రకటనపై అమెరికా ఆగ్రహం

ఇజ్రాయెల్,ఏప్రిల్15: ఇజ్రాయెల్ పై ఇరాన్ యుద్ధం ప్రకటించడంతో.. మూడో ప్రపంచ యుద్ధం తప్పదని యావత్ ప్రపంచం భయపడింది. 300 డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్.. ఇజ్రాయెల్ పై విరుచుకుపడగా.. వాటిలో 99 శాతం వెపన్లను ఇజ్రాయెల్ కూల్చివేసింది. సౌత్ ఇజ్రాయెల్ లో ఐడీఎఫ్ క్యాంప్ ను ధ్వంసం చేసింది. ఇరాన్ మిస్సైళ్ల వర్షం కురిపించిన వేళ.. అగ్రరాజ్యం సహా.. ఫ్రాన్స్, జర్మనీ, కెనడా దేశాలు ఇజ్రాయెల్ కు మద్దతుగా నిలిచాయి. ఆ దేశంపై దాడులను ఖండించాయి. ఇరాన్ చేసిన దాడిని ఇజ్రాయెల్ సైన్యం సమర్థవంతంగా ఎదుర్కొంది. పెనునష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడింది. శత్రుదేశాన్ని చాకచక్యంగా వెనక్కిపంపింది. ఇరాన్ మొదలుపెట్టిన యుద్ధకాండ ఎక్కడికి దారితీస్తుందోనని అందరూ ఆందోళన చెందుతున్న సమయంలో.. ఇరాన్ కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్ పై తాము చేసిన దాడి.. ప్రతీకార చర్యేనని స్పష్టం చేసింది. ఈ దాడిలో తాము విజయవంతమయ్యామని, ఇక ఇజ్రాయెల్ పై దాడి చేసే ఉద్దేశ్యం లేదని ఇరాన్ సైనిక దళాల అధిపతి జనరల్ మహమ్మద్ హుస్సేన్ బగేరి తెలిపారు. ఐక్యరాజ్యసమితి చార్టర్ లో పేర్కొన్న ఆర్టికల్ 51 ప్రకారమే తాము దాడి చేశామని ఇరాన్ ప్రకటించింది. ప్రస్తుతానికైతే ఇరాన్ వెనక్కి తగ్గింది. కానీ.. ఇజ్రాయెల్ ప్రతిదాడి చేస్తామని ప్రకటించడం మరో ఆందోళనకు తెరలేపింది. ఇజ్రాయెల్ ప్రకటనపై అమెరికా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇరాన్ పై ప్రతిదాడి చేయొద్దని, కాదని చేస్తే ఇకపై తాము సహకరించబోమని జో బైడెన్ ఇజ్రాయెల్ ను హెచ్చరించారు. బైడెన్ హెచ్చరికతో ఇజ్రాయెల్ వెనక్కి తగ్గుతుందా ? లేక ప్రతీకారమే ముఖ్యమని ప్రతిదాడి చేస్తుందా ? అన్నది ప్రశ్నార్థకం. కాగా.. ఇరాన్ ఇజ్రాయెల్ పై దాడికి రెండ్రోజుల ముందు నుంచే.. దాడి చేస్తామని



చెబుతూ వచ్చింది. చెప్పిన మాటప్రకారమే దాడి చేసింది. ఆదివారం రాత్రి క్షిపణులతో ఇజ్రాయెల్ పై విరుచుకుపడింది. ఆపరేషన్ ట్రూ ప్రామిస్ పేరుతో చేసిన ఈ దాడిలో ఇరాన్.. దశలవారిగా డ్రోన్లను ప్రయోగించింది. 170 డ్రోన్లు, 30కి పైగా క్రూజ్ లు, 120కి పైగా బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్ పై దాడిచేసింది. ఇరాన్ దాడితో అప్రమత్తమైన ఇజ్రాయెల్ దేశవ్యాప్తంగా యుద్ధ సైరెన్లు మోగించి.. ప్రజలను అప్రమత్తం చేసింది. పౌరులెవరూ బయటకు రావొద్దని సూచించింది. ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులను తమ దగ్గరున్న రక్షణ వ్యవస్థతో కూల్చివేసింది. ఇరాన్ కు లెబనాన్, సిరియా, ఇరాక్ మిలిటెంట్ సంస్థలు మద్దతుగా నిలువగా.. ఇజ్రాయెల్ కు అండగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జోర్డాన్ అండగా నిలిచి.. డ్రోన్లు, క్షిపణులను కూల్చివేయడంలో సహాయపడ్డాయి. ఇరాన్ వందలాది డ్రోన్లను ప్రయోగించగా.. కేవలం 7 డ్రోన్లు మాత్రమే టార్గెట్ ను చేరాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967